**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:185 | బుధవారం జనవరి 28, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00

## బడ్జెట్ హల్వా వేడుక..
## వారికి లాక్-ఇన్



ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టబోయే కేంద్ర బడ్జెట్‌కు సంబంధించిన పనులు తుది దశకు చేరుకున్నాయి. ఇందులో భాగంగా ఏటా నిర్వహించే హల్వా వేడుక ను నార్త్ బ్లాక్‌లో (ఆర్థిక శాఖ కార్యాలయం) మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ఈ వేడుకలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, సహాయ మంత్రి పంకజ్ చౌధరీ పాల్గొన్నారు. అలాగే ఆర్థిక శాఖ పరిధిలోని అన్ని విభాగాల కార్యదర్శులు, బడ్జెట్ రూపకల్పనలో భాగమైన అధికారులు కూడా హాజరయ్యారు. అనంతరం ఆమె బడ్జెట్ ప్రెస్‌ను పరిశీలించారు. ప్రింటింగ్, ఇతర ఏర్పాట్లను పర్యవేక్షించారు. నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టడం ఇది వరుసగా తొమ్మిదోసారి. ఒక వైపు అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, మరోవైపు మన దేశం 7.4% వృద్ధి సాధిస్తున్న తరుణంలో ఈ బడ్జెట్ వెలువడనుంది.

**లాక్-ఇన్‌లో అధికారులు..**

హల్వా వేడుకతో బడ్జెట్ లాక్-ఇన్‌పీరియడ్ ప్రారంభం అవుతుంది.

పేజి 2లో ▶

## అందరికీ అన్నీ తెలియవు..
### ప్రధాని మోదీ పరీక్షాపే చర్చ షార్ట్ వీడియో



2లో

## ప్రధాని మోదీ ఎక్స్ పోస్ట్‌ను వక్రీకరించిన గ్రోక్



2లో

## సింగరేణి కుంభకోణాన్ని అడ్డుకోవాలి..
### గవర్నర్‌కు బీఆర్ఎస్ ఫిర్యాదు



- గవర్నర్‌కు ఫిర్యాదు: సింగరేణిలో జరుగుతున్న బొగ్గు కుంభకోణంపై సమగ్ర విచారణ జరిపించాలని కేటీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ బృందం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిసి వినతిపత్రం ఇచ్చింది.
- నిధుల దుర్వినియోగం: ఫుట్‌బాల్ ఆట కోసం సింగరేణికి చెందిన రూ.10 కోట్ల నిధులను నిబంధనలకు విరుద్ధంగా దుర్వినియోగం చేశారని ఆరోపించారు.
- టెండర్లలో అక్రమాలు: ఓబీ టెండర్లలో 'సైట్ విజిట్ సర్టిఫికెట్' అనే కొత్త నిబంధనను పెట్టి, పారదర్శకతకు పాతరేశారని విమర్శించారు.

2లో

## ప్రజలకు అత్యుత్తమ సేవలే లక్ష్యం

- రెవెన్యూ వ్యవస్థలో సమూల మార్పులు
- కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు
- పఠాన్‌చెరువులో ఇంటిగ్రేటెడ్ భవనానికి నేడు శంకుస్థాపన
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి



తెలంగాణ ప్రజలకు వేగవంతంగా పారదర్శకంగా అత్యుత్తమ సేవలు అందించాలనే లక్ష్యంతో రెవెన్యూ వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గత పదేళ్లలో ఆనాటి పాలకుల స్వార్ధపూరిత నిర్ణయాల వల్ల రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా భ్రష్టుపట్టిపోయిందని విమర్శించారు. గడచిన రెండేళ్లుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాలు, సూచనల మేరకు భ్రష్టుపట్టిన వ్యవస్థను సంస్కరిస్తూ రెవెన్యూ సేవలను ప్రజలకు చేరువ చేస్తున్నామని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ కార్యాలయాల ఏర్పాటుపై మంగళవారం నాడు సచివాలయంలో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ .. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 11 క్లస్టర్‌లుగా విభజించి ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థికభారం పడకుండా ప్రైవేటు నిర్మాణ రంగ సంస్థలతో నిర్మిస్తున్నామని నిర్మాణంతో

## భారత్‌లో ఎయిర్‌క్రాఫ్ట్‌ల తయారీకి కీలక ఒప్పందం



2లో

## జిందాల్ పవర్ ప్లాంట్‌తో వాతావరణ కాలుష్యం

- అనుమతి లేకుండానే నిర్మాణ పనులు
- ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా




2లో

## రైతులకు అరకొర సాయం

- సకాలంలో చెల్లించని బోనస్
- ఆరు గ్యారెంటీలు... అసలు గ్యారెంటీలు పోయాయి
- కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డ వేముల



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు అసెంబ్లీ ఎన్నికల్లో అనేక హామీలు గుప్పించి, ప్రజలను మోసం చేసిందని మాజీమంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. రైతులకు ప్రధానంగా పెట్టుబడి సాయం రూ.15వేలు, రైతుబీమా, రూ.2లక్షల్లోపు రుణమాఫీ, సకాలంలో ఎరువులు, విత్తనాలు, సాగుకు ఉచిత విద్యుత్, సాగు నీరు, పంట ఉత్పత్తుల కొనుగోళ్లు వంటివి అనేక హామీలను ఎగవేశారని అన్నారు. ఆరుగాలం శ్రమించి పంటలు పండించిన రైతులను ప్రోత్సహించేందుకు పంట ఉత్పత్తులకు క్వింటాకు పేజి 2లో ▶

## ఎఐ సాయంతో తను పోలిన నకిలీ మూవీ
### ఢిల్లీ హైకోర్టులో అకీరా నందన్ పిటిష్



ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కుమారుడు అకీరా నందన్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించాడు. పేజి 2లో

## టిడిపిలో కార్యకర్తలే అధినేతలు
### యువతకు పార్టీలో సముచిత స్థానం

- అన్ని పదవుల్లో సామాజిక న్యాయసూత్రం
- పార్లమెంటరీ కమిటీ శిక్షణ తరగతుల్లో లోకేశ్



టీడీపీలో కార్యకర్తలే అధినేతలుగా ఉంటారని, పార్టీలో యువతకు తగిన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. మంగళవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్లమెంటరీ కమిటీల శిక్షణ తరగతుల కార్యక్రమంలో మంత్రి ప్రసంగించారు. అన్ని పదవుల్లో సామాజికన్యాయం చేయాల్సిన బాధ్యత పార్టీపై ఉందన్నారు. మహిళలను గౌరవించాలని, 33 శాతం పదవులు వారికి కేటాయించి ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం
అన్నదాతకు అండగా నిలుస్తోందన్నారు. రైతులకు ఏ కష్టం వచ్చినా ముందుండి సహాయం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. పార్టీ అంటే కమిట్మెంట్ ఉన్నవారికే కమిటీల్లో బాధ్యతలు అప్పగించామని, 83 శాతం మంది కొత్తవారికి పార్లమెంటరీ కమిటీల్లో చోటు కల్పించామని మంత్రి వెల్లడించారు. పార్టీనే అందరికీ అధినాయకత్వం అని పేర్కొన్న లోకేష్.. సేనాధిపతి చంద్రబాబుకి తామందరం సైనికులమని చెప్పుకొచ్చారు. పేజి 2లో ▶

# 43 ఏళ్ల తెదేపాను 48 ఏళ్ల యువగళం లీడ్ చేస్తోంది: సీఎం చంద్రబాబు



అమరావతి: 43 ఏళ్ల తెలుగుదేశం పార్టీని 48 ఏళ్ల యువగళం లీడ్ చేస్తోందని.. పార్టీలో ఉన్న ఎక్కువ మంది నేతల సగటు వయసు ఇప్పుడు 48 ఏళ్లు అని సీఎం చంద్రబాబు అన్నారు. తెదేపా పార్లమెంట్ కమిటీలతో సమావేశం సందర్భంగా సీఎం మాట్లాడారు.

"వచ్చే ఎన్నికల్లో ప్రతీ బూత్‌లో ఓట్లు పెరగాలే కానీ తగ్గ కూడదు. అభివృద్ధి కార్యక్రమాల గురించి పార్లమెంట్ అధ్యక్షులు ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యేలను సమన్వయం చేసుకుంటూ పార్టీని బలంగా తీసుకెళ్లాలి. ప్రతిపక్షాల విమర్శలను దీటుగా తిప్పికొట్టడంలో కీలకపాత్ర పోషించాలి. గుజరాత్‌లా వరుసగా ఎన్నికల్లో గెలవడం అలవాటు చేసుకోవాలి. 2004, 2009లో తెదేపా గెలిచి ఉంటే అభివృద్ధిలో రాష్ట్రం మరోలా ఉండేది. పవిత్రమైన శ్రీవారి ప్రసాదం లడ్డూలో కల్తీ నెయ్యి కలిపారు. కుప్పానికి హంద్రీనీవా నీరు తెస్తున్నామని డ్రామాలు ఆడారు. పూర్తి చేయకుండానే వెలిగొండను జాతికి అంకితం చేశారు. తప్పుడు ప్రచారాన్ని ఎక్కడికక్కడ తిప్పికొట్టడం చాలా ముఖ్యం. మీడియాలోనే కాదు..మౌత్ టు మౌత్ చెప్పాలి. అప్పుడే క్లారిటీ వస్తుంది" అని నేతలకు దిశానిర్దేశం చేశారు.

# సీఎం రేవంత్‌కు ఆయన గూఢచారి: మాజీ ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్: ఉద్యమకారులకు ఉద్యమ నాయకుడిని దూరం చేసింది మాజీ ఎంపీ సంతోష్‌రావేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. గద్దర్ లాంటి నాయకులు గేటు బయట ఉండాల్సి వచ్చిందంటే దానికి కారణం ఆయనేనని ఆరోపించారు. నిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యను పరామర్శించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఎక్సైజ్ పోలీసులంటే గంజాయి సరఫరాదారులు, స్మగ్లర్లకు భయం లేదని కవిత అన్నారు. ఎక్సైజ్ పోలీసులు, అటవీశాఖ సిబ్బంది వద్ద ఆయుధాలు ఉంటేనే భయం ఉంటుందని చెప్పారు. రాష్ట్రంలో గృహ హింస పెరిగిపోతోందన్నారు. "సీఎం రేవంత్‌రెడ్డికి సంతోష్‌రావు గూఢచారి. నేను ముందునుంచి చెబుతున్న దెయ్యం ఆయనే. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ సంతోష్‌కు ఎలాంటి శిక్ష విధిస్తుందనేది వేచి చూడాలి. ఆయనకు శిక్ష పడుతుందన్న నమ్మకం నాకు లేదు" అని కవిత వ్యాఖ్యానించారు.

# ప్రజలకు అత్యుత్తమ సేవలే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

పాటు ఐదు సంవత్సరాల నిర్వహాణాబాధ్యతను కూడా ఆ సంస్థలే తీసుకున్నాయని తెలిపారు. మూడు నుంచి ఐదు ఎకరాల స్థలంలో కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నామని వివాహ రిజిస్ట్రేషన్ల కోసం మినీ మ్యారేజీ హాల్, గర్భిణీలకు, వృద్దులకు ప్రత్యేక వసతులు, విశాలమైన వెయిటింగ్ ఏరియా మహిళల కోసం ఫీడింగ్ రూమ్, చిన్నపిల్లల కోసం క్రెచ్, వృద్దులు, దివ్యాంగుల కోసం ఆధునిక లిఫ్ట్ సౌకర్యం తదితరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో మిగిలిన కార్యాలయాలకు శంకుస్థాపనలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రెండవ విడతలో జిల్లా కేంద్రాల్లో ఇంటిగ్రేటెడ్ భవనాలను నిర్మిస్తామని ఇందుకు అవసరమైన కార్యాచరణను సిద్ధం చేయాలని సూచించారు. ఇప్పటికే తాలిమ్‌లో ఇంటిగ్రేటెడ్ భవన నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయని జూన్ 2వ తేదీ నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇటీవల మేడ్చల్ జిల్లాలో భవనానికి శంకుస్థాపన చేయడం జరిగిందని పఠాన్ చెరువు-శంకరపల్లి ప్రధాన రహదారి సమీపంలో రాజపుష్ప కనస్టక్షన్ నిర్మించే ఇంటిగ్రేటెడ్ భవనానికి బుధవారం నాడు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ శాఖలో స్లాట్ బుకింగ్, ఈ ఆధార్ సంతకం వంటి సౌకర్యాలతో ప్రజల సమయాన్ని ఎంతో ఆదా చేశామని అన్నారు. రెవెన్యూ శాఖలో తీసుకుంటున్న ఈ సంస్కరణలు కేవలం కార్యాలయాల మార్పు మాత్రమే కాకుండా, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చే సంస్కరణలుగా నిలుస్తాయని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

# సింగరేణి కుంభకోణాన్ని అడ్డుకోవాలి..

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: సింగరేణిలో బొగ్గు స్కామ్‌పై సమగ్ర దర్యాప్తు జరిపించేలా చర్యలు తీసుకోవాలని భారత రాష్ట్రసమితి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్ట నేతలు లోక్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మను కలిసి ఫిర్యాదు చేశారు.అనంతరం బీఆర్‌ఆర్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ (ఖు=) మీడియాతో మాట్లాడారు. "సింగరేణిలో దోపిడీ అంశంపై గవర్నర్‌కు వినతిపత్రం ఇచ్చాం. ఆధారాలతో బయటపెట్టినప్పటి నుంచి కాంగ్రెస్‌లో వణుకు మొదలైంది. కుంభకోణాన్ని బట్టబయలు చేశాక పాలకుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. ప్రజల దృష్టి మళ్లించేందుకే ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ పేరిట ఒక్కొక్కరిని పిలుస్తున్నారు. సీఎం అంటే కోల్ మాఫియా నాయకుడిగా సింగరేణి కార్మికులు భావిస్తున్నారు. ఫుట్‌బాల్ ఆటకు రూ.10కోట్ల సింగరేణి నిధులు దుర్వినియోగం చేశారు. స్కామ్‌ల విషయంలో పాలకుల నుంచి స్పష్టమైన జవాబు లేదు. ఓబీ టెండర్లలో సైట్ విజిట్ సర్టిఫికెట్ నిబంధనతో పారదర్శకతకు పాతరేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సింగరేణి టెండర్లలో నిబంధనలు పెట్టారు. నిబంధన పెట్టిన 9 నెలల్లో ఎందరు కాంట్రాక్టర్లు సందర్శించారు. సింగరేణి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి. రింగ్ మాస్టర్ సృజన్‌రెడ్డి.. సీఎం బావమరిదేనా కాదా స్పష్టత ఇవ్వాలి. కాంట్రాక్టర్లను రింగ్ చేసి ప్రజాధనం దోపిడీకి యత్నిస్తున్నారు. ప్రభుత్వం రూ.వేల కోట్లు కొల్లగొడుతోందని సింగరేణి కార్మికులు గుర్తించాలి. సింగరేణి కుంభకోణాన్ని అడ్డుకోవాలని గర్నవర్‌ను కోరాం" అని కేటీఆర్ తెలిపారు.

# టిడిపిలో కార్యకర్తలే అధినేతలు

మొదటి పేజీ తరువాయి

మడమ తిప్పటం, మాట మార్చటం తెలుగుదేశం రక్తంలోనే లేదన్నారు. చేసిన పనులు చెప్పుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీలో మార్పులు తీసుకురావాలని, గ్రామ పార్టీ అధ్యక్షుడు పొలిట్ బ్యూరో స్థాయికి చేరేలా సంస్కరణలు చేపట్టామని తెలిపారు. కింది స్థాయి నుంచి పైస్థాయి వరకు యువతకు ప్రాధాన్యత అవసరమని చెప్పుకొచ్చారు. జనాభా దామాషా ప్రకారం అన్ని కులాలకు పదవుల్లో ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి లోకేశ్ వివరించారు.

తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో పార్లమెంటరీ కమిటీలకు శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. మంగళవారం ఉదయం జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. ఉదయాన్నే ఎన్టీఆర్ భవన్‌కు చేరుకున్న లోకేశ్.. పార్లమెంటరీ కమిటీ సభ్యులను స్వయంగా ఆహ్వానించారు. ప్రతి సభ్యుడితో దాదాపు రెండు గంటల పాటు ఓపికగా ఫొటోలు దిగారు. ఆ తర్వాత ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు కూడా హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్‌లు తదితర ప్రముఖ నేతలు పాల్గొన్నారు. మధ్యాహ్నం సచివాలయ కార్యక్రమాలను రద్దు చేసుకుని సీఎం చంద్రబాబు నాయుడు పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. పార్టీ లక్ష్యాలు, నాయకత్వ లక్షణాలు, తాజా రాజకీయ పరిణామాలపై సీనియర్ నేతలు క్లాసులు నిర్వహించనున్నారు. సాయంత్రం వరకు పార్టీ సీనియర్ నేతలు పార్లమెంటరీ కమిటీలకు శిక్షణ ఇవ్వనున్నారు. ముగింపు సమావేశంలో కమిటీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేయనున్నారు.

# రైతులకు అరకొర సాయం

మొదటి పేజీ తరువాయి

రూ.500 చొప్పున బోనస్ చెల్లిస్తామంటూ పీసీసీ చీఫ్ హోదాలో రేవంత్ రెడ్డి ప్రగల్భాలు పలికి మాటతప్పారని అన్నారు. ఆరు గ్యారెంటీలంటూ ఉన్న హామీలను కూడా పక్కన పెట్టారని అన్నారు. సన్న ధాన్యానికి మాత్రమే బోనస్ వర్తింపజేస్తామని అధికారంలోకి వచ్చాక మాట మార్చారని మండిపడ్డారు. ఆ తర్వాత సన్న వడ్లకు మాత్రమే ఇస్తామంటూ బుకాయించారు. సన్న వడ్లకు సైతం క్వింటాకు రూ.500 బోనస్ సరిగా అమలు కావడం లేదన్నారు. గత యాసంగిలో ధాన్యం అమ్ముకున్న రైతులకు బోనస్ జమ కాలేదు. యాసంగి, వానాకాలం సీజన్‌లు ముగిసి యాసంగి వచ్చినప్పటికీ బోనస్ బకాయిలు చెల్లింపుపై ప్రభుత్వం అశ్రద్ధ చూపుతోందని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలుకు దిక్కూ మొక్కూ లేకుండా పోయిందన్నారు.కేసీఆర్ పరిపాలనలో ఠంచనుగా అమలైన రైతు అనుకూల పథకాలన్నీ అతీగతీ లేకుండా పోతున్నాయన్నారు. అరకొరగా బోనస్ వర్తింపజేసి చేతులు దులుపుకున్న ఘటనలు కళ్ల ముందే సాక్షాత్కారమై నిలుస్తుండగా కాంగ్రెస్ పాలకుల్లో మాత్రం బాధ్యత కనిపించడం లేదు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రైతు డిక్లరేషన్‌లో పంటలకు బోనస్ కింద రూ.500 అందిస్తామని పేర్కొని సన్న వడ్లకు మాత్రమే పరిమితం చేసింది. ఇచ్చిన అబద్ధపు హామీని సైతం కాంగ్రెస్ పార్టీ సరైన రీతిలో అమలు చేయడం లేదని వేముల అన్నారు.

గడిచిన నాలుగు సీజన్‌లలో బోనస్ చెల్లించిన పరిస్థితులు అరకొరగానే ఉన్నాయి.రైతులంతా ఆశగా బోనస్ కోసం ఎదురు చూస్తున్నారు. క్వింటా సన్న వడ్లకు రూ.500 చొప్పున బోనస్ వస్తే తమకు లాభం జరుగుతుందని సంబుర పడుతుంటే ప్రభుత్వం రైతుల ఆశలపై నీళ్లు చల్లుతోంది. అసంబద్ధమైన హామీలిచ్చి రైతులను ఆకర్షించిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడేమో పట్టించుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట మార్చడంపై రైతులంతా ఆగ్రహంగా ఉన్నారని అన్నారు. వరి సాగు చేసే రైతులతో పాటుగా పసుపు, పత్తి, మొక్కజొన్న, అపరాల సాగు చేసే అన్నదాతలంతా బోనస్ ఇవ్వాలన్నారు. సాగులో ఇబ్బందులు, ఇతర పంటల్లో వెలుగు చూసే శ్రమను దృష్టిలో పెట్టుకుని అన్ని పంటలకు క్వింటాకు రూ.500 చొప్పున సాయం అందిస్తే రైతుకు ఉపకారం జరుగుతుందన్నారు. నిజామాబాద్ జిల్లాలో పసుపు సాగు సుమారుగా 25వేల ఎకరాల నుంచి 30వేల ఎకరాల్లో కొనసాగుతుంది.ఏటా జనవరిలో పసుపు పంట చేతికి వస్తుంది. ఈ సమయంలో పసుపు పంటకు కనీస మద్ధతు ధర దక్కకపోవడంతో రైతన్నలకు నష్టాలు తప్పడం లేదు. పసుపు సాగు చేసే వారికి బోనస్ అందిస్తే రైతులకు ప్రోత్సాహకంగా ఉండటంతో పాటుగా పసుపు సాగు మరింత పెరిగే వీలుందని అన్నదాతలు చెబుతున్నారు.

# ఎఐ సాయంతో తను పోలిన నకిలీ మూవీ

మొదటి పేజీ తరువాయి

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించి రూపొందించిన ఓ సినిమాతో తన వ్యక్తిత్వం, గోప్యతా హక్కులను ఉల్లంఘించారని తన పిటిషన్‌లో ఆరోపించాడు. ఏఐ మార్ఫింగ్ డీప్ ఫేక్ టెక్నాలజీతో రూపొందించిన ఈ సినిమాలో తన ముఖ కవళికలు, స్వరం, వ్యక్తిత్వాన్ని ఉపయోగించారని పిటిషన్‌లో అకీరా పేర్కొన్నాడు . ఏఐ సినిమాతో పాటు, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, ఎక్స్‌లలో పెద్ద సంఖ్యలో తన పేరుతో నకిలీ ప్రొఫైల్స్, సోషల్ మీడియా పేజీలు ఉన్నాయని, వాటిని తొలగించాలని హైకోర్టును అకీరా నందన్ అభ్యర్థించాడు. అతడి పిటిషన్ స్వీకరించిన హైకోర్టు ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. ఎఐ సాయంతో తీసిన ఓ లవ్ స్టోరి సినిమాపై హైకోర్టు నిషేధం విధించింది. కృత్రిమ మేధస్సు, డీప్ ఫేక్ సాంకేతిక పరిజ్ఞానాల ద్వారా అకీరా నందన్ పేరు, ఇమేజ్, పోలిక, స్వరం, వ్యక్తిత్వాన్ని ఉపయోగించడం దోపిడీ చేయడమేనని హైకోర్టు వ్యాఖ్యానించింది. పిటిషనర్ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా వక్రీకరించిన కంటెంట్‌ను రూపొందించడం అతని గోప్యతా హక్కును ఉల్లంఘించడమే అవుతుందని పేర్కొంది. వీడియోకు సంబంధించిన సోషల్ మీడియా ఖాతాలు తొలగించాలని, ఐపి వివరాలను బహిర్గతం చేయాలని మెటా, యూట్యూబ్, ఇన్ స్టాగ్రామ్, ఫేస్ బుక్ , ఎక్స్ సంస్థలకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ కేసు విచారణ జస్టిస్ తుషార్ రావు ధర్మాసనం ముందు జరిగింది. అకీరా నందన్ తరఫున సీనియర్ న్యాయవాది సాయి దీపక్ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ వేశారు. గూగుల్ తరఫున ఆదిత్యా గుప్తా, మెటా తరఫున వరుణ్ పాఠక్ న్యాయవాదులు కోర్టులో హాజరయ్యారు.



# అందరికీ అన్నీ తెలియవు..

మొదటి పేజీ తరువాయి

పరీక్షల సమయంలో విద్యార్థుల్లో భయాందోళన, ఒత్తిడిని పోగొట్టేందుకు ప్రధాని మోదీ 'పరీక్షా పే చర్చ' ను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది ఈ కార్యక్రమానికి సంబంధించిన షార్ట్ వీడియోను మోదీ తన అధికారిక యూట్యూబ్ ఛానెల్‌లో విడుదల చేశారు. ఇందులో పాల్గొనేందుకు 4.5కోట్లకు మందికిపైగా రిజిస్టర్ చేసుకున్నారు. ఈ వీడియోలో మోదీ మాట్లాడుతూ.. 'మీ పద్ధతిని మీరు నమ్మండి. అందరికీ అన్నీ తెలియవు. కానీ ప్రతిఒక్కరికీ ఏదో ఒక విషయంపై అవగాహన ఉంటుంది. పరీక్షలు రాయడం అనేది తప్పనిసరి.' అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మోదీని కొన్ని ప్రశ్నలు అడిగారు. 'లక్ష్యానికి చేరువయ్యేందుకు.. మనం ఎలాంటి వాటిని అలవాటుగా చేసుకోవాలి'. 'ఇందుకు మనకి ప్రేరణ అవసరమా లేక క్రమశిక్షణ'. 'ఆత్మవిశ్వాసం పెరిగేందుకు మీరు ఎలాంటి సలహాలు ఇస్తారు' అని విద్యార్థులు మోదీని ప్రశ్నించారు. ప్రధాని మోదీ 'పరీక్షా పే చర్చ' కార్యక్రమంలో వీటికి సమాధానం ఇవ్వనున్నారు.

# ప్రధాని మోదీ ఎక్స్ పోస్ట్‌ను వక్రీకరించిన గ్రోక్

మొదటి పేజీ తరువాయి

ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన సామాజిక మాధ్యమం ఎక్స్ (ట్విటర్) ఏఐ టూల్ గ్రోక్ పై తాజాగా వివాదం చెలరేగింది. రిపబ్లిక్ డే సందర్భంగా మాల్దీవుల నుంచి వచ్చిన శుభాకాంక్షలకు ప్రధాని మోదీ ఇచ్చిన రిప్లై పోస్టు అర్థాన్నే గ్రోక్ మార్చేసింది. దౌత్యపరమైన సందేశాన్ని వక్రీకరించింది (వీశీఁఱ ఖీశ్రీఁఱఅజవం ూశీర్). జాతీయ మీడియా కథనాల ప్రకారం..77వ గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని మాల్దీవులు అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు శుభాకాంక్షలు చెప్పారు. దీనిపై మోదీ (ూవీ వీశీఁఱ) ధన్యవాదాలు చెప్తూ..ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఇరుదేశాల్లోని ప్రజల ప్రయోజనాల కోసం కలిసి పనిచేస్తామని రాసుకొచ్చారు. దివేహి (మాల్దీవులు అధికారిక భాష)లో ఆ పోస్టు పెట్టారు. అయితే గ్రోక్ మోదీ సందేశాన్ని పూర్తిగా మార్చేసింది. పూర్తి భిన్నమైన అర్థంలో ఆంగ్లంలోకి అనువాదం చేసింది. "మాల్దీవుల్లో భారత 77వ స్వాతంత్ర్య వేడుకలు జరిగాయి. అందులో మాల్దీవుల ప్రభుత్వం పాల్గొంది. ఈ ప్రభుత్వం భారత వ్యతిరేక ప్రచారాల్లో పాల్గొంది" అని ఇరుదేశాల సంబంధాలను దెబ్బతీసేలా అనువదించింది. గణతంత్ర దినోత్సవం పదం స్థానంలో స్వాతంత్ర్య దినోత్సవంగా ట్రాన్స్‌లేట్ చేసింది.అందుకే నాడు ఎఫ్-16కు దీటుగా మిగ్-21: వాయుసేన మాజీ చీఫ్ బీఎస్ ధనోవా

ఇరుదేశాల సంబంధాలను దెబ్బతీసేలా ఉన్న ఈ అనువాదం వివాదాస్పదమవుతోంది. ఏఐ (ూాతీఱటఱఎఱఖశ్రీ ×త్‌వశ్రీశ్రీఱస్త్రవఅఎవ)పై పూర్తిగా ఆధారపడితే ప్రమాదం తప్పదని నెటిజన్లు పోస్టులు పెడుతున్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఏఐ ఫీచర్లన్నీ ప్రయోగదశలోనే ఉన్నాయని సంబంధిత సంస్థలు చెప్తున్నప్పటికీ.. ఇలాంటి సున్నితమైన అంశాలు సోషల్ మీడియాలో క్షణాల్లో వైరల్ అవుతుంటాయి. కాగా.. మహిళలు, చిన్నారుల అసభ్య చిత్రాలను గ్రోక్ సృష్టిస్తుందంటూ ఇప్పటికే భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో దిద్దుబాటు చర్యలు చేపట్టిన ఎక్స్.. గ్రోక్‌లో ఫొటోలను ఇబ్బందికరంగా మార్చే అవకాశం లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించింది.

# బడ్జెట్ హల్వా వేడుక.. వారికి లాక్-ఇన్

మొదటి పేజీ తరువాయి

అంటే బడ్జెట్ తయారీలో ప్రత్యక్షంగా పాల్గొనే అధికారులు, సిబ్బంది పార్లమెంట్‌లో వార్షిక పద్దు (దీబఎస్త్రవ్ 2026-27)ను ప్రవేశపెట్టేవరకు ఆ నార్త్ బ్లాక్‌లోనే ఉంటారు. వారు బయటకు వెళ్లడానికి వీలుండదు. వారు ఎల్లప్పుడూ సీసీటీవీ కెమెరాలు, భద్రతా సిబ్బంది నిఘాలో ఉంటారు. కనీసం వారు ఫోన్ చేయడానికి కూడా వీలుండదు. ఒకసారి పార్లమెంట్‌లో నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగం పూర్తయిన తర్వాతే వీరు బయటకు వస్తారు. అంటే ఐదురోజులపాటు వీరికి బాహ్య ప్రపంచంతో సంబంధాలు ఉండవన్నమాట. 1950లో బడ్జెట్ ముద్రణ ప్రక్రియ కొనసాగుతున్న సమయంలో లీక్ అవ్వడంతో ఈ లాక్-ఇన్ నిర్ణయం తీసుకున్నారు.

# భారత్‌లో ఎయిర్‌క్రాఫ్ట్‌ల తయారీకి కీలక ఒప్పందం

మొదటి పేజీ తరువాయి

భారత్‌లో ఎయిర్‌క్రాఫ్ట్‌ల తయారీ దిశగా కీలక ఒప్పందం కుదిరింది. అదానీ ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్, బ్రెజిల్‌కు చెందిన ఎంబ్రయర్ సంస్థ మధ్య ఈ ఒప్పందం కుదిరినట్లు పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ఈ ఒప్పందానికి కేంద్ర ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. పెరుగుతున్న అవసరాల మేరకు ఎయిర్‌క్రాఫ్ట్‌ల తయారీ చేపట్టనున్నామని చెప్పారు. చిన్న, డొమెస్టిక్ ఎయిర్‌క్రాఫ్ట్‌లకు మంచి డిమాండ్ ఉందన్నారు. "దేశీయంగా ఎయిర్ క్రాఫ్ట్‌లను తయారు చేయాలన్న ఆలోచనకు అనుగుణంగా జరుగుతోన్న ప్రయత్నమిది. దానిలో భాగంగానే ఈరోజు కీలక ఎంఓయూ కుదుర్చుకున్నాం. అదాని ఏరోస్పేస్, బ్రెజిలియన్ సంస్థ ఎంబ్రయర్ కలిసి ఎయిర్ క్రాఫ్ట్ తయారీ ప్రాంతీయ కేంద్రం ఏర్పాటు చేయనున్నాయి. దీనికి పౌర విమానయాన శాఖ తరఫున పూర్తి సహకారం అందించాం. దేశంలో నిత్యం సుమారు 5 లక్షల మంది విమాన ప్రయాణం చేస్తున్నారు. ఈ క్రమంలో 80 నుంచి 150 సీటర్ సెగ్మెంట్ విమానాలకు డిమాండ్ రోజురోజుకి పెరుగుతుంది. ప్రస్తుతం విమానాలను దిగుమతి చేస్తున్నాం. ఇవి మనమే తయారు చేసుకోగలిగితే మనకి అన్ని విధాలా కలిసి వస్తుంది. ఈ విధానంతో స్థానికంగా మన యువతీ యువకులకు ఇంజినీరింగ్, ఉన్నత నైపుణ్యాలున్న వారికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంటుంది. వచ్చే నెలలో బ్రెజిల్ అధ్యక్షుడు భారత్ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీతో జరిగే భేటీలో మరిన్ని నిర్ణయాలు తీసుకుంటారు" అని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. హైదరాబాద్‌లో జరగనున్న 'వింగ్స్ ఇండియా'లో ఎంబ్రయర్ విమానం ప్రదర్శనకి పెట్టాలని సూచించామని, ఈ మేరకు సంస్థ చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.

మరోవైపు పౌర విమానయాన రంగ మార్కెట్ వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో భారత్ ఒకటి. టైర్ 2, టైర్ 3 నగరాల మధ్య ఎయిర్ కనెక్టివిటీ పెంచడంలో తాజా ఒప్పందం దోహదపడుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# జిందాల్ పవర్ ప్లాంట్‌తో వాతావరణ కాలుష్యం

మొదటి పేజీ తరువాయి

పెద్దాపురం మండలం ఆనూరు పంచాయతీ పరిధిలో గ్రామపంచాయతీ తీర్మానం లేకుండా, ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా నిర్మించ తలపెట్టిన జిందాల్ పవర్ ప్లాంట్ నిర్మాణ పనులను వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఆర్డిఓ కార్యాలయం వద్ద ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఏపీ ఆర్ సిఎస్, ఏఐఎఫ్టియు, పిడిఎస్యు , పి ఓ డబ్ల్యు లా ల ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నా సందర్భంగా ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ... జిందాల్ పవర్ ప్లాట్ కు సంబంధించిన యాజమాన్యం తన ఆర్థిక రాజకీయ అండదండలతో ప్రజాభిప్రాయ సేకరణ

# దేవరకొండ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించాలి -- జిల్లా ఇంచార్జీ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జన సముద్రం న్యూస్ జనవరి 27.దేవరకొండ. నల్గొండ జిల్లా

దేవరకొండ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం నేడు జిల్లా ఇంచార్జీ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత , దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగింది.

ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, అతి త్వరలో జరగబోయే దేవరకొండ మున్సిపల్ ఎన్నికల్లో 20కి 20 స్థానాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే గెలవాలి అనే లక్ష్యంతో ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరేలా కార్యకర్తలు పని చేయాలని సూచించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా పాలన కొనసాగుతుందని, ఆర్థికంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళు _న్నామని తెలిపారు. పేదలు, మధ్యతరగతి, రైతులు, మహిళలు, యువత కోసం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు





మేలు చేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ, దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలో ప్రజల అవసరాలు, సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారాలు చూపడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని అన్నారు. ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల ఆశీర్వాదంతో రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని




విశ్వాసం వ్యక్తం చేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత మాట్లాడుతూ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు అందరూ కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ప్రతి వార్డులో పార్టీ బలాన్ని పెంచి ప్రజల మద్దతు సంపాదించాలని సూచించారు. అనంతరం ఐసీడీఎస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మంజూరైన స్కూటీలు, వీల్ చైర్లు, స్మార్ట్ ఫోన్లు దివ్యాంగులకు, వికలాంగులకు, మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దేవరకొండ పట్టణం 11వ వార్డులో నూతన ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన: ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

జన సముద్రం న్యూస్ జనవరి 27.దేవరకొండ. నల్గొండ జిల్లా

దేవరకొండ పట్టణం 11వ వార్డులో నివసిస్తున్న హసీనాబేగం, ఫరూక్ మహమ్మద్ ఆహ్వానం మేరకు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమానికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గృహ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ. పేదలకు సొంత ఇల్లు నిర్మించిలన్నదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అనేక నిరుపేద కుటుంబాల కల నెరవేరుతోందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్





రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ప్రతి అర్హుడైన పేదవారికి ఇల్లు అందే వరకు ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరుతున్నాయనే దానికి ఇందిరమ్మ ఇళ్లే ప్రత్యక్ష ఉదాహరణ అని ఎమ్మెల్యే అన్నారు. భవిష్యత్తులో కూడా దేవరకొండ నియోజకవర్గంలో పేదల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్పోరేట్ సామాజిక బాధ్యత వారి శిఖరాగ్ర సమావేశంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాద్రి కొత్తగూడెం శాఖకు 'హ్యుమానిటేరియన్ ఎక్స్లెన్స్ అవార్డు'ను అందజేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్.

జనసముద్రం న్యూస్ జనవరి 27 బ్యూరో చీఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

నేడు గిరిజన భవన్-భద్రాచలం నందు కార్పోరేట్ సామాజిక బాధ్యత వారి శిఖరాగ్ర సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో సౌత్ ఇండియాలో అతి పెద్దదైన సిఎస్ఆర్ సమ్మిట్ యొక్క న్యాయ నిర్ణేతల కమిటీ వారు "ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాద్రి కొత్తగూడెం శాఖ" వారి యొక్క సామాజిక సేవలను గుర్తించి 'హ్యుమానిటేరియన్ ఎక్స్లెన్స్' అవార్డుకు ఎంపిక చేసింది. ఈ ఆవార్డును భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ చేతుల మీదుగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాద్రి కొత్తగూడెం సంస్థ వారికి అందజేసినారు.

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాద్రి కొత్తగూడెం శాఖ గిరిజన సంక్షేమం, మారుమూల గ్రామాలలో ఆరోగ్య పరిస్థితుల మెరుగుదల కొరకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టింది. అంధత్వ నివారణ కొరకు 2400 మందికి కంటి ఆపరేషన్లు, 2500 మందికి కంటి అద్దాలు సమకూర్చుట, రక్తనిధి కేంద్రం




ఏర్పాటు చేయుట, ఐఆర్ సిఎస్ హాస్పిటల్ స్థాపించి దాదాపు 90 మందికి పుట్టుకతో వచ్చు రక్తహీనత, సికిల్సెల్ ఌ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న పిల్లలకు దాదాపు నెలకు ఒకసారి రక్తం ఎక్కించి, కావలసిన మందులు సమకూర్చడం, మారుమూల గిరిజన గ్రామాలలో 95 వైద్యశిబిరాలు నిర్వహించుట, క్యాన్సర్ నిర్ధారణ శిబిరాలు నిర్వహించుట, సికిల్సెల్ ఌ తలసేమియా వ్యాధి నిర్ధారించుట మొదలగు కార్యక్రమాల నిర్వహణను గుర్తించి ఈ 'హ్యుమానిటేరియన్ ఎక్సలెన్స్' అవార్డుకు ఎంపిక చేసినారు.

ఈ సేవా కార్యక్రమాలు నిర్వహించుటకు జిల్లా కలెక్టర్ శ్రీజితేష్ వి.పాటిల్ గారి మార్గదర్శకాలు, సహకారం, పర్యవేక్షణ ద్వారా నిర్వహించగలిగామని, ప్రాజెక్టు అధికారి ఐటిడిఎ భద్రాచలం బి. రాహుల్ గారి సహాయ సహకారం, శ్రీ ఎ. శ్రీరాములు జనరల్ సెక్రటరీ ఐఆర్సిఎస్ రాష్ట్రశాఖ వారి ప్రోత్సాహం, డాక్టర్ రవిబాబు డీసీహెచ్ఎస్ వారి సహకారం, ఐటిసి బిపిఎల్ వారి సహకారం మరియు ఐటిసి బిపిఎల్ సంస్థ వారు సికిల్సెల్ ఎనిమియా, తలసేమియా వ్యాధి నిర్ధారణ పరికరాలు అందించడం, వలన ఈ కార్యక్రమాలు నిర్వహించగలిగామని డాక్టర్ ఎస్.ఎల్.కాంతారావు ఐఆర్సిఎస్ జిల్లా కో-ఆర్డినేటర్ వారికి ధన్యవాదాలు తెలిపినారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్.ఎల్. కాంతారావు- ఐఆర్సిఎస్ జిల్లా కో-ఆర్డినేటర్, వై.సూర్యనారాయణ, జి, రాజారెడ్డి, డాక్టర్ వి.కామేశ్వరరావు, డాక్టర్ భాను ప్రసాద్, లయన్ ఎ. జగదీష్, పాతాల దుర్గా ప్రసాద్, డాక్టర్ పి, రాజశేఖర్, డాక్టర్ వి.వి. సుదర్శన్రావు, లయన్ పల్లంటి దేశప్ప, లయన్ తిప్పన సిద్దులు, లయన్ గోళ్ళ భూపతిరావు, లయన్ చావా లక్ష్మీనారాయణ, లయన్ రొటేరియన్ ఎ. అబ్రహం, జి.సుధాకర్రావు, జి. సంజీవరావు,

# సీఆర్పీఎఫ్ క్యాంపులో మిస్ఫైర్.. ఇద్దరు జవాన్లకు గాయాలు

జనసముద్రం న్యూస్ వెంకటాపురం, జనవరి 27:

వాజేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని సీఆర్పీఎఫ్ క్యాంపులో మంగళవారం ఒక ప్రమాదం చోటుచేసుకుంది. క్యాంపులో ఉన్న కొత్త రకం యుజిబి ఎల్ (ఖ+దీూ) గన్ను శుభ్రం చేస్తుండగా అకస్మాత్తుగా మిస్ఫైర్ జరిగింది. ఈ ఘటనలో ఇద్దరు సీఆర్పీఎఫ్ జవాన్లకు వీపు, భుజం, నడుము భాగాల్లో గాయాలయ్యాయి. వెంటనే సహచర జవాన్లు అప్రమత్తమై వారిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అందించిన తర్వాత, మరింత మెరుగైన చికిత్స కోసం ములుగు జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేశారు. గాయపడిన జవాన్ల స్థితి స్థిరంగా ఉందని తెలుస్తోంది. ఘటనపై సీఆర్పీఎఫ్ అధికారులు విచారణ చేపట్టారు. మిస్ఫైర్ ఎలా జరిగింది, ఆయుధాల శుభ్రపరచడంలో జాగ్రత్తలు తీసుకున్నారా అనే అంశాలపై దృష్టి సారించారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని అధికార వర్గాలు తెలిపాయి.

# ఎన్ ఎఫ్ డి పి నేషనల్ ఫిషరీస్ డిజిటల్ ప్లాట్ఫారం సర్టిఫికెట్ ప్రతి ఒక మత్స్యకారునికి తప్పనిసరి

**- డి ఎఫ్ సి ఎస్ జిల్లా డైరెక్టర్ గొడుగు బాల్ చందర్**

కల్వకుర్తి జన సముద్రం న్యూస్ జనవరి 27

నాగర్ కర్నూల్ జిల్లా మత్స్యశాఖ ఆఫీసులో సమావేశమై కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేషనల్ డిజిటల్ ప్లాట్ ఫామ్ సర్టిఫికెట్ తప్పనిసరి తీసుకోవాలి, అని దేశంలోని మత్స్యకారులందరూ ఈ యొక్క సర్టిఫికెట్ పొందాలి అని కేంద్ర మత్స్యశాఖ మంత్రి తెలియజేయడం జరిగింది. నాగర్ కర్నూల్ జిల్లా ఫిషరీస్ ఆఫీసర్ నరసింహారావు. మరియు జిల్లా అధ్యక్షులు వాకిటి ఆంజనేయులు మరియు జిల్లా డైరెక్టర్ గొడుగు భానుచందర్. క్యాసారపు వెంకటయ్య. అజ్జమౌని నరసింహ. భీమనమోని వెంకటయ్య. బొమ్మ సాని సత్యం. ఆవుల ఈశ్వర్. పిట్టల నరేష్. మంజుల రాములు. బంగారయ్య. పిలుపు మేరకు మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు మీయొక్క సొసైటీలో ఉన్న ప్రతి



ఒక్క 18 సంవత్సరాలు నిండిన సభ్యునికి నేషనల్ ఫిషరీస్ డిజిటల్ ప్లాట్ఫారం సర్టిఫికెట్లు తీసుకొని ప్రతి ఒక్క సభ్యునికి ఇప్పించే బాధ్యత అధ్యక్షుల పైన ఉన్నది కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే లోన్స్,స్కీమ్స్ ఇన్సూరెన్స్, ప్రతి దానికి కూడా ఈ యొక్క సర్టిఫికెట్ ఉంటేనే అన్నిటికీ అర్హత ఉంటుంది కనుక ఈ యొక్క సర్టిఫికెట్ జిల్లాలో ప్రతి ఒక్క మత్స్యకారుడు మీకు దగ్గరలో ఉన్న సిఎస్సి సెంటర్లో పొందగలరు అని తెలియజేయడం జరిగింది

# విజయవాడలో అఖిల భారత కోలి సమాజ్ సమావేశం

**ముది రాజులు (కోలి) కులస్తులకు విద్య, ఆర్థిక ప్రగతికి ప్రభుత్వ సహకారం అవసరం -- రోటం భూపతి**

విజయవాడ 27 జనవరి (జన సముద్రం న్యూస్ ):

విజయవాడలో సోమవారం అఖిల భారత కోలి సమాజ్ సమావేశాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు దుడుం రెడ్డి బాబు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ఆల్ ఇండియా కోలి సమాజ్ వర్కింగ్ ప్రెసిడెంట్ రోటం భూపతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే తెలంగాణ రాష్ట్ర కోలి సమాజ్ అధ్యక్షులు లయన్ కె. హనుమంత్ రావ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా కోలి సమాజ్ వర్కింగ్ ప్రెసిడెంట్ రోటం భూపతి మాట్లాడుతూ, రెండు తెలుగు రాష్ట్రాల్లో ముది రాజులు (కోలి) కులస్తులు సామాజికంగా, ఆర్థికంగా ఎంతో వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత



విద్యను అభ్యసించి ఆర్థికంగా ఎదగాల్సిన అవసరం ఉందని, ఇందుకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు తగిన సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రస్తుతం ముది రాజులు బీసీ--డి వర్గంలో ఉన్నారని, వారిని బీసీ--ఏ వర్గంలో చేర్చాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కోరారు. ఈ మార్పుతో కులస్తులకు విద్య, ఉపాధి, సంక్షేమ పథకాలలో మరింత మేలు జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అఖిల భారత కోలి సమాజ్ జాతీయ నాయకులు, వివిధ రాష్ట్రాల అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట నారాయణ, కోశాధికారి అశోక్ రాందాస్, పీఆర్ఓ సబ్బ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. సమావేశం విజయవంతంగా ముగిసిందని నిర్వాహకులు తెలిపారు.


# వల్భాపూర్ యువతకు రిలయన్స్ బయో ఎనర్జీ లిమిటెడ్ లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలి



**రిలయన్స్ బయో ఎనర్జీ అధికారికి వల్భాపూర్ గ్రామ పంచాయతీ నుండి వినతి**

ఎల్కతుర్తి జనవరి 27(జనసముద్రం)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని వల్భాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని నిరుద్యోగ,యువతి,యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలంటూ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో రిలయన్స్ బయో ఎనర్జీ లిమిటెడ్ సంస్థకు సంబంధిత అధికారికి వినతి పత్రం అందజేశారు.సూరారం గ్రామ పరిధిలో నిర్మాణం పూర్తి చేసుకున్న రిలయన్స్ బయో ఎనర్జీ లిమిటెడ్ సంస్థలో, వల్భాపూర్ గ్రామానికి చెందిన అర్హత కలిగిన నిరుద్యోగ యువతి,యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని గ్రామ పంచాయతీ ప్రతినిధులు కోరారు. గ్రామ యువతకు ఉపాధి కల్పిస్తే నిరుద్యోగుల


గ్రామ పంచాయతి కార్యాలయము, వల్భాపూర్.

ఆర్థిక స్థితి మెరుగుపడటంతో పాటు గ్రామాభివృద్ధికి కూడా దోహదపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పొనగంటి శ్వేత శ్రీనివాస్ మాట్లాడుతూ, స్థానిక పరిశ్రమలు గ్రామ యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. గ్రామ పరిధిలోని నిరుద్యోగ సమస్యకు పరిష్కారంగా సంస్థ యాజమాన్యం సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అంబాల అనిల్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రేకుర్తిలో 'సమ్మక్క సారలమ్మ' జాతర ఏర్పాట్లను పరిశీలించిన సుడా చైర్మన్



కరీంనగర్ (జనసముద్రం న్యూస్):

మంగళవారం నాడు రేకుర్తిలో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన సుడా చైర్మన్. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఈవో మరియు పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేసిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి.

# కుటుంబ జీవితానికి శ్రీరామ రక్ష మధ్యవర్తిత్వ కేంద్రం

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 27**

మహబూబాబాద్ జిల్లా లో సమాజానికి పునాది వంటి కుటుంబంలో తలెత్తే చిన్న చిన్న వివాదాలను సున్నితమైనవిగా గుర్తించి వాటిని మధ్యవర్తిత్వ కేంద్రం ద్వారా పరిష్కరించినట్లయితే బాంధవ్యాలు నిలబడతాయని మహబూబాబాద్ మధ్యవర్తిత్వ కేంద్ర న్యాయవాదు లు నిరూపిస్తున్నారు. గత కొన్ని నెలలుగా మధ్యవర్తిత్వ కేంద్రంలో కేసుల పరిష్కార ప్రక్రియ జోరందుకుంది. దీనిలో భాగంగా నే మంగళవారం మధ్యవర్తిత్వ కేంద్రం ద్వారా భార్యాభర్తలు కలుసుకొని కేసును విరమించుకున్నారు. వివరాలిలా



ఉన్నాయి. మహబూబాబాద్ పట్టణానికి చెందిన బానోతు వెన్నెల వివాహము డోర్నకల్ కు చెందిన బానోతు నందు తో ఏప్రిల్ 2024న జరిగింది. వారికి 2025 లో ఒక బాబు జన్మించాడు అయితే ఇరువురికి మనస్పర్ధల కారణంగా దాంపత్య వివాదం కోర్టుకెక్కింది. వివాదంలోని సున్నితత్వాన్ని గమనించిన సీనియర్ సివిల్ జడ్జి కేసును మధ్యవర్తిత్వ కేంద్రానికి పంపించారు. మధ్యవర్తిత్వ కేంద్రంలోని శిక్షణ పొందిన న్యాయవాది ఇరుపక్షాలతో విడివిడిగాను జంటగాను పలు దఫాలుగా మధ్యవర్తిత్వం నిర్వహించారు ఫలితంగా భార్యాభర్తలు కలిసి ఉండటానికి అంగీకరించారు. తమ భార్యాభర్తల కుటుంబ వ్యవహారంలో ఇరుపెద్దల జోక్యం ఉండకూడదని భార్యాభర్తలు నిర్ణయించుకున్నారు. దీనితో మధ్యవర్తిత్వ కేంద్రం రాజీ ఒప్పంద పత్రాన్ని తయారు చేసి మధ్యవర్తి/న్యాయవాది బి. శ్రీనివాస్ ఇరపక్షాల న్యాయవాదులు కృష్ణారెడ్డి మరియు సుమన్ ల సమక్షంలో విరుపక్షాలకి అందించారు. సీనియర్ న్యాయవాది మరియు మధ్యవర్తి వై చిన మల్లా రెడ్డి పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి.

**అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జనవరి - 27**

ఫిబ్రవరి 25 తేదీ నుంచి మార్చి 16 వ తేదీ వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సంబంధితఅధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఛాంబర్ లో అదనపు ఎస్పీ డి.చంద్రయ్య తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షా



కేంద్రాల్లో అన్ని సౌకర్యాలుకల్పించాలని ఆదేశించారు. ప్రశ్నపత్రాలను పరీక్షా కేంద్రాలకు తరలించే సమయంలో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఇతరులు ఎవరూ కూడా పరీక్షా కేంద్రాల్లో ఉండరాదని, గుర్తింపు పొందిన వారిని తప్ప ఎవరినీ అనుమతించరాదని ఆదేశించారు.

# ఇందిరమ్మ ఇల్లు గడువు పొడిగించాలి టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోష పతి డిమాండ్ చేసినారు

**జనసముద్రం న్యూస్ జనవరి 28 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం ఆర్సి రిపోర్టర్ అలవాల రవి తేదీ: 27-01-2026**

స్థలం: హుజూర్నగర్

హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రం అయిన హుజూర్నగర్‌లో ఇల్లు లేని పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం సంతోషకరమైన విషయం. ఇది పేద ప్రజలు, కార్మికులు సాగించిన సుదీర్ఘ పోరాటాలకు లభించిన విజయం.ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకునే చివరి తేదీని 22 జనవరి 2026గా నిర్ణయించినప్పటికీ, చాలా మంది పేద ప్రజలు ఇంకా దరఖాస్తు చేసుకోలేక పోయారని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి తెలిపారు. పండుగల కారణంగా, అలాగే కొంతమంది





ఊర్లకు వెళ్లిన కారణంగా దరఖాస్తు ప్రక్రియ పూర్తిచేయలేకపోయారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, దరఖాస్తుల స్వీకరణ గడువును ఫిబ్రవరి 10, 2026 వరకు పొడిగించాలని, ఈ విషయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు చొరవ తీసుకుని ఎంఆర్వో గారికి ఆదేశాలు ఇవ్వాలని కోరారు.అలాగే, సుదీర్ఘ పోరాటం ఫలితంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి చొరవతో ఎండోమెంట్ భూమిపై దేవస్థానం పరికల రామస్వామి గుట్ట వద్ద పేద ప్రజలకు ఇండ్ల స్థలాన్ని సాధించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సేవలను పేద ప్రజలు, కార్మికులు జీవితాంతం గుర్తుంచుకుంటారని అన్నారు.కావున, హుజూర్నగర్ పట్టణంలోని చెరువు కట్టలు రోడ్ల ఇరువైపులా ఇండ్లు తొలగించిన పేద ప్రజలు కార్మికుల ఆవేదనను అర్థం చేసుకుని ఫిబ్రవరి 10 వరకు దరఖాస్తులు స్వీకరించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో టి ఎన్ టి యు సి నాయకులు ఎంకన్న, రామయ్య, నాగేశ్వరరావు, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# అకస్మికంగా మరణించిన గుర్రం కళ్యాణ్ గారు..

**గుర్రం కళ్యాణ్ పాడే మోసిన గంధంపల్లి - కొత్తపేట సర్పంచ్ గారు...**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 27**

మహబూబాబాద్ జిల్లా

బయ్యారం మండలం గంధంపల్లి - కొత్తపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు గుర్రం అన్నపూర్ణ కుమారుడు గుర్రం కళ్యాణ్ అకస్మికంగా మరణించారు. గత కొద్దిరోజులుగా హైదరాబాద్ యశోద హాస్పటల్లో చికిత్స పొందుతూ నిన్న రాత్రి తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న గంధంపల్లి- కొత్తపేట సర్పంచి భూక్య ప్రవీణ్ నాయక్ వారి పార్థివదేవారికి నివాళు లర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ



సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుర్రం కళ్యాణ్ ఎంతో మంచి వ్యక్తిని, చిన్న పెద్ద అనే తేడా లేకుండా గ్రామంలో అందరితో కలిసిమెలిసి ఉండేవాడని, వారి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రత్యేకతలు సంపాదించారని, ఇలాంటి మంచి వ్యక్తి మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. అనంతరం జరిగిన వారి అంతక్రియలలో గుర్రం కళ్యాణ్ పాడే మోశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నేర రహిత సమాజానికి సీసీ కెమెరాలు చాలా ముఖ్యం:

**మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి.**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 27**

మహబూబాబాద్ పట్టణ పరిధిలో

ప్రజల భద్రత, నేరాల నియంత్రణ కోసం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరిష్.పి ఆదేశాల మేరకు టౌన్ డీఎస్పీ తిరుపతిరావు సూచనల ప్రకారం మహబూబాబాద్ ఆర్టీసీ బస్టాండ్ వద్ద మహబూబాబాద్ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక రోటరీ క్లబ్ వారి సహకారంతో నాలుగు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ బస్ స్టాండ్ పరిసరాల్లో ప్రయాణికుల భద్రతను పెంపొందించేందుకు మరియు నేరాలను నియంత్రించేందుకు, ప్రధాన



ప్రవేశ/నిష్క్రమణ ద్వారాలు, మరియు ప్లాట్‌ఫారమ్‌లపై ఆధునిక సిసిటివి కెమెరాలను ఏర్పాటు చేశామని. ఇవి అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడంలో, నేరస్థులను వేగంగా గుర్తించడంలో పోలీస్ శాఖకు సహాయపడతాయని, మహిళలు, వృద్ధుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన రోటరీ క్లబ్ సభ్యులను ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి అభినందించారు.

హౌసింగ్ బోర్డ్ కాలనీ వాసుల సహకారంతో 8 కెమెరాల ఏర్పాటు: టౌన్ పోలీసులు సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన కార్యక్రమాలద్వారా స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీ వాసుల ఆధ్వర్యంలో ఎనిమిది సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. పోలీస్ శాఖకు సహకరించి సీసీ కెమెరాల ఏర్పాటు చేసిన హౌసింగ్ బోర్డు కమిటీ పెద్దలను, సభ్యులను మరియు కాలనీవాసులను ఇన్స్పెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డితో పాటు ఎస్ఐ లు సిహెచ్ . అరుణ్ కుమార్, టీ. ప్రశాంత్ బాబు మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు సోలంకి రాజేశ్వర్ రావు పార్థివ దేహానికి ఘన నివాళులు

**ఎల్కతుర్తి మండలం బిజెపి నాయకులు నివాళులు అర్పించారు**

**ఎల్కతుర్తి జనవరి 27(జనసముద్రం)**

ఎల్కతుర్తి మండలం దామెర గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు మాజీ గ్రామ శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ మాజీ గ్రామ సర్పంచ్ సోలంకి రాజేశ్వర్ రావు గత కొన్ని నెలల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం పట్ల బీజేపీ నేతలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎల్కతుర్తి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ బీజేపీ రాష్ట్ర బీసీ మోర్చా కార్యదర్శి ఎర్రగోల్ల శ్రీనివాస్ మండల బీజేపీ నాయకులు కార్యకర్తలతో కలిసి రాజేశ్వర్



రావు పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాభివృద్ధి ప్రజాసేవలో రాజేశ్వర్ రావు చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు ఆయన మరణం పార్టీకి గ్రామానికి తీరని లోటని పేర్కొన్నారు ఈ దుఃఖ సమయంలో కుటుంబ సభ్యులకు పార్టీ తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# శివమ్మా కాలనీ సమస్యలపై పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జనవరి 28**

124 అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని శివమ్మా కాలనీ లో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనుల పై డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జి.ఎచ్.ఎమ్.సి అధికారులు మరియు కాలనీ వాసులతో కలిసి పాదయాత్ర చేసి సమస్యలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ నగర్ కాలనీలో కొంతమేర డ్రైనేజీ మరియు సీసీ రోడ్లకు సంబందించిన పెండింగ్ వర్క్స్ ఉన్నాయని, వాటిని శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ దృష్టికి మరియు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి శాంక్షన్ చేయించి అతి త్వరలో నిర్మాణ



పనులు మొదలుపెడతామని హామీ ఇచ్చారు. కాలనీ తొంబై శాతం పైనే అభివృద్ధి పనులన్నీ పూర్తయ్యాయని, కొత్తమేర పెండింగ్ లో ఉన్న పనులను త్వరలో పూర్తి చేస్తామని తెలియచేసారు. డ్రైనేజీ మ్యాన్ హోల్ లోపల ప్లాస్టిగ్ లేక నిరంతరం పుడుకుపోయి జామ్ అవుతున్న సమస్యను కాలనీ వాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. కార్పొరేటర్ వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా మ్యాన్ హోల్స్ అన్నింటికీ లోపలవైపు సిమెంట్ ప్లాస్టింగ్ చేసి సమస్యను పరిష్కరించాలని తెలిపారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, కె.నరసింహులు, మన్యం, ఆది నారాయణ, గిరి, రాఘవేంద్ర, కృష్ణ, శ్రీను, బి.నరసింహ, రమేష్, సురేష్, సుధాకర్, సత్తయ్య, రమేష్, రవీందర్. జి.ఎచ్.ఎమ్.సి అధికారులు ఎస్.ఆర్.పి నాగేశ్వర నాయక్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, యు బి డి నాగరాణి, ఎంటమాలజీ సూపర్వైజర్ డి.నరసింహులు, వాటర్ వర్క్స్ సూపర్వైజర్ శివ, ఎస్.ఎఫ్.ఎ వెంకటరెడ్డి ఓ మల్లేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ టీ జి ఎల్ ఏ 711 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 27**

మహబూబాబాద్ జిల్లా కమిటీ నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ను మహబూబాబాద్ జిల్లా డి ఐ ఈ ఓ సి.హెచ్ మదర్ గౌడ్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగినది. డి ఐ ఈ ఓ మాట్లాడుతూ ఇంటర్ వార్షిక పరీక్షలు విజయవంతంగా నిర్వహించాలని ..ఇంటర్ విద్యా బలోపేతం చెయ్యాలని..అన్నారుఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపాల్ సంఘం జిల్లా అధ్యక్షుడు పొక్కుల సదానందం డెక్ మెంబర్ కుమార్, టిగ్లా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. కే నయింపాషా టీ.జీ.వో నాయకులు డి.పి.గణేష్ , లైబ్రరీ నాయకులు శ్రీ హలు నాయక్ , టి జి ఎల్ ఏ రాష్ట్ర నాయకులు మల్లయ్య, జిల్లా అధ్యక్షులు. నెలకుర్తి. నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కందికొండ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు వీరస్వామి, కిరణ్ జాయింట్ సెక్రటరీ నాగారపు.సురేందర్ , ఎగ్జిక్యూటివ్ మెంబర్ అప్పారావు, సాహిద్ నవీన్, ఉప్పలయ్య

ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**

చొప్పదండి పట్టణ కేంద్రంలోని వరలక్ష్మి ఫంక్షన్ హాల్ చొప్పదండి శాసన సభ్యులు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం గారి ఆదేశాల మేరకు చొప్పదండి పట్టణంలో అర్హులైన 168 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇండ్ల మంజూరు పత్రాలను మున్సిపల్ కమిషనర్ గారి ఆద్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పురం రాజేశం, మాజీ మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ భూంరెడ్డి ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకమైన మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి,

**తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని,**





జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 27, 2026: తెలంగాణ రాష్ట్రంలో పారదర్శకమైన మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డి. జి. పి. శివధర్ రెడ్డి, ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు–కలెక్టర్లు, జిల్లా అదనపు కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, ఎన్నికల విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని, మాట్లాడుతూ రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయినప్పటి నుండి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని, నామినేషన్ ప్రక్రియ, పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, జోనల్, నోడల్ అధికారులు, పర్యవేక్షణ బృందాలు, పి ఓ లు, ఎ పి ఓ లు, ఎన్నికల సిబ్బంది నియామకం ప్రతి అంశంలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమాలని ఖచ్చితంగా పాటించాలని, ఎన్నికల నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలు, నామినేషన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ఎన్నికలలో వినియోగించే బ్యాలెట్ బాక్సులు, సామాగ్రి, బ్యాలెట్ ప్రింటింగ్ కు అవసరమైన ఏర్పాట్లు, నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఏర్పాట్లు చేయాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా పర్యవేక్షించాలని, స్వేచ్ఛగా, నిర్భయంగా ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేందుకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు.

మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి – కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 60 డివిజన్లు, బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో 34 వార్డులు, చెన్నూర్ మున్సిపల్ పరిధిలో 18 వార్డులు, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో 22 వార్డులు, లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలో 15 వార్డులకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించేందుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా వెబ్ కాస్టింగ్, నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, పి ఓ లు, ఓ పి ఓల నియామకం, శిక్షణ, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని, అధికారుల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తోటకూరి సురేష్ గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిన ఉప సర్పంచ్



జన సముద్రం న్యూస్: భువనగిరి మండలం వాడపర్తి గ్రామ ఉప సర్పంచ్ బిచ్చలా మైసయ్య. భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మరియు గ్రామ సర్పంచ్ తోటకొరి సురేష్ యాదవ్ గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు ఈ సందర్భంగా వారికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పార్టీ కండవ వేసి పార్టీ లో చేర్చ కున్నారు ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మాట్లాడు తు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమలు సంక్షేమ కార్యక్రమలో చూసి పార్టీ లో చేరాను అని తెలిపారు ఈ కార్యక్రమం లో గ్రంధాలయం చైర్మన్ అవేస్ చిస్తీ మాజీ సర్పంచ్ కృష్ణ రెడ్డి జగత్ యాదవ్ శ్రీశైలం యాదవ్ శ్రీకాంత్. . బాల స్వామి శేఖర్ షానూర్ ఆనందం ఇస్తారీ దానకోటి. తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ ఎనిమిదో వార్డ్ అభివృద్ధి కీ కృషి చేస్తా





**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

జన సముద్రం న్యూస్: పట్టణంలోనే ఎనిమిదో వార్డులో గల రాంనగర్ మరియు సీతానగర్ జంకానగూడ వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న బోనగిరి ఎమ్మెల్యే కుంభశీ అనిల్ కుమార్ రెడ్డి , ఈ సందర్భంగా అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు బడుగు బలహీన వర్గాలకు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్ గారు మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆవేస్ చిస్తీ కాంగ్రెస్ నాయకులు కూర శివకుమార్ సిరిపంగ నాగరాజు, గోపే శివ . కదారి నరేష్ యాదవ్, పట్నం మహేష్ భరత్ గౌడ్ నరేష్ ఈఫ్ తే కార్, జలీల్ వార్డ్ ముఖ్య కార్యాకర్తలు, మైనారిటీ నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యార్థుల కొరకు ప్రత్యేక ప్రేరణ- అవగాహన తరగతులు,

**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య,**





జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 27, 2026: మంచిర్యాల జిల్లాలోని షెడ్యూల్డ్ కులముల సంక్షేమ వసతి గృహాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేక ప్రేరణ అవగాహన తరగతులు నిర్వహించడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని షెడ్యూల్డ్ కులముల వసతి గృహంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక తరగతులకు మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శంకర్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి భాగ్యవతి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) పి. చంద్రయ్య, మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలోని షెడ్యూల్డ్ కులముల సంక్షేమ వసతి గృహాలలో చదువుచున్న 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు ప్రత్యేక ప్రేరణ–అవగాహన తరగతులను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని, ఇష్టంతో చదివి, పట్టుదలతో సాధించి ఉన్నత స్థానాలలో నిలవాలని, తల్లిదండ్రులకు, మంచిర్యాల జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ప్రేరణ–అవగాహన తరగతులను సద్వినియోగం చేసుకోవాలని, విషయ నిపుణులైన ఉపాధ్యాయులు ఇచ్చే మెలకువలను పాటించి, అన్ని సబ్జెక్టులలో 100 శాతం మార్కులు సాధించాలని, వార్షిక ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణతతో మంచిర్యాల జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. జిల్లాలోని షెడ్యూల్డ్ కులముల సంక్షేమ వసతి గృహాలలో ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నామని, 10వ తరగతి విద్యార్థులకు స్పెషల్ డైట్, స్టడీ మెటీరియల్ అందించడం జరుగుతుందని, ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ సాంఘిక సంక్షేమ అధికారి ధర్మానంద్ గౌడ్, ఉపాధ్యాయులు, వసతి గృహ సంక్షేమ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జనసేన పార్టీ ఇంచార్జ్ ఎస్టిఎస్ స్టేట్ ప్రెసిడెంట్ కోర్ర చందు నాయక్ తన మానవత్వాన్ని చాటుకొని వృద్ధురాలికి ఆర్థిక సహాయం అందించారు





తన మానవత్వని చాటుకున్నారు

జన సముద్రం న్యూస్ జనవరి 27.దేవరకొండ. నల్గొండ జిల్లా దేవరకొండ పట్టణంలో రోజు వారి పర్యటనలో భాగంగా ఐదు గంటలకు దేవరకొండ డిపో ఎదురుగా గుర్తు తెలియని బైకు ఢీకొట్టడంతో వృద్ధురాలు రోడ్డుపై ప్రమాదానికి గురై ఆపస్మారక స్థితిలో పడి ఉండడంతో చూసి తన వాహనాన్ని ఆపి అటు నుంచి వస్తున్నా 108 అంబులెన్స్ ఆపి అందులో దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి కాళ్లకు బలమైన గాయం కావడంతో డాక్టర్ సిబ్బందులతో మాట్లాడి ఎక్సరే చేయించి మెరుగైన వైద్యం అందించాలని కోరారు వృద్ధురాలికి ఆర్థిక సహాయం చేసి

# కూరగాయల మార్కెట్ ను నూతనంగా నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సముదాయం లోకి తరలించాలి టీపీ జేఏసీ



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 27 మహబూబాబాద్ పట్టణ పరిధిలో మున్సిపాలిటీ కేంద్రం లోని, కొత్త బజారులోగల గాంధీ పార్కు లో నిర్వహిస్తున్న కూరగాయల మార్కెట్ ను ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సముదాయమునకు తరలించాలని కోరుతూ జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు కి మరియు మున్సిపల్ కమిషనర్ కి తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటి తరుపున విజ్ఞాపన పత్రం సమర్పించనైనది మహబూబాబాద్ లో ని కొత్త బజారులో గల గాంధీ పార్కు అనేక దశబ్దాలుగా మహబూబాబాద్ ప్రజలకు వివిధ సందర్భాలకు ఉపయోగపడుతున్నది పలు సామాజిక సంఘాల అభ్యర్ధన మేరకు సంఘాల ఉపయోగం కోసం కమ్యూనిటీ హాల్ ను కూడా నిర్మించినారు కాగా పాత కూరగాయల మార్కెట్ స్థలంలో నూతనంగా ఇంటిగ్రేటెడ్ వెజ్ మరియు నాన్ వెజ్ మార్కెట్ సముదాయ నిర్మాణం కొరకు తాత్కాలికంగా కూరగాయల మార్కెట్ ను గాంధీ పార్క్ లోకి తరలించారు ప్రస్తుతం ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సముదాయం రు.ఐదుకోట్ల అరవై లక్షలకు పైగా వెచ్చించి మార్కెట్ ను నిర్మించి 30.6.2023 లో ప్రారంభించడం జరిగినది కానీ నూతనగా నిర్మించిన మార్కెట్ సముదాయం లోకి గాంధీ పార్క్ లో తాత్కాలికంగా ఉన్న కూరగాయల మార్కెట్ ను తరలించక పోవడం వలన.. గాంధీ పార్క్ మరియు పార్క్ లో నిర్మించిన కమ్యూనిటీహాల్ పట్టణ ప్రజలకు ఉపయోగ పడడం లేదు కోట్ల నిధులతో నిర్మించిన నూతన సమగ్ర మార్కెట్ సముదాయం ప్రస్తుతం వాహనాల కు పార్కింగ్ స్థలం గా మారడమే గకుండా ఇతర కార్యక్రమాలకు కూడా కొందరు వ్యక్తులు ఉపయోగించుకుంటున్నారు తక్షణమే గాంధీ పార్క్ నుండి కూరగాయల మార్కెట్ ను నూతనంగా నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సముదాయం లోకి తరలించాలని పట్టణ సుందరీకరణలో భాగంగా వివిధ ప్రధాన కూడళ్ళలో సృల్ఫీ పాయింట్స్ ఏర్పాటు చేయాలనీ కోరుతూ విజ్ఞాపన పత్రాలు సమర్పించగా అధికారులు ఇందుకు సంబందించిన చర్యలు చేబడుతామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమం లో టీ పి జెఎసి స్టేట్ కో కన్వీనర్ మైస శ్రీనివాసులు, జిల్లా కన్వీనర్ మామిడాల సత్యనారాయణ, జిల్లా కో కన్వీనర్స్ ఎస్.కె . జానీ, సోమ విష్ణువర్ధన్, ప్రభాకర్ రెడ్డి లు పాల్గొన్నారు

# ఉత్తమ తహసిల్దార్ అవార్డు గ్రహీతను సన్మానించిన డిండి బిఆర్ఎస్ శ్రేణులు



జనసముద్రం న్యూస్ జనవరి 27 : డిండి :- నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలో తహసిల్దార్ (ఎఫ్ఎసి) గా విధులు నిర్వహిస్తున్న హన్మంతు శ్రీనివాస్ గౌడ్ సోమవారం 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్లగొండలో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ చేతుల మీదుగా ఉత్తమ తహసిల్దార్ అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా డిండి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మంగళవారం తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో శ్రీనివాస్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి,శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు గిరమోని శ్రీను,యూత్ అధ్యక్షులు ఎండి.రషీద్, బిఆర్ఎస్వి అధ్యక్షులు గుర్రం సురేష్,కాసుల ఐలేష్ చారి,మూడవత్ బాసు,ఆరెకంటి యాదగిరి పాల్గొన్నారు.

# టీచర్లు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలి: మంత్రి కోమటిరెడ్డి

నల్గొండ: సరైన విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. విద్యకు రాష్ట్ర ప్రభుత్వం మొదటి ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. నల్గొండలోని బొట్టుగూడలో అత్యాధునిక వసతులతో ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొత్తగా నిర్మించిన ప్రభుత్వ పాఠశాలను ఆయన ప్రారంభించారు. రూ. 8కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ పాఠశాలలో అన్ని సౌకర్యాలు అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడినా తొలి పదేళ్లలో మన సమస్యలు తీరలేదని మంత్రి అన్నారు. ప్రతి నియోజకవర్గంలో దాదాపు రూ. 200కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని..

# జగిత్యాల పట్టణ మోతె రోడ్డు పార్టీ కార్యాలయం లో జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారి మీడియా సమావేశం





**జనసముద్రం న్యూస్ జగిత్యాల నియోజకవర్గం (జనవరి27)**

జగిత్యాల పట్టణ అభివృద్ధి కోసం బిఆర్ఎస్ లో గెలిచి ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్న ....

రాష్ట్రంలోనే అత్యధిక నిధులు 62.5 కోట్లు జగిత్యాలకు మంజూరు అయ్యాయి సీనియర్ నాయకులు పని కట్టుకొని విమర్శలు చేస్తున్నారు జగిత్యాల పట్టణంలో సరైన మాస్టర్ ప్లాన్ లేక లేఅవుట్ లేక ఇష్టారీతిన నిర్మాణాలు చేపట్టారు గత అధికారుల నిర్లక్ష్యం ప్రధాన కారణం ఎల్ ఎల్ గార్డెన్ దగ్గర కనీస రోడ్డు సౌకర్యం కోసం ఒక కోటి రూపాయలతో సీసీ రోడ్డు కు భూమి పూజ చేస్తే సీనియర్ నాయకులు దాన్ని పరిశీలించి కల్వర్టులేదని రోడ్డు వెడల్పు సరిగా వేస్తలేరని విమర్శలు చేసి చివరకు అభివృద్ధికి అడ్డంపడ్డారు. ధర్మసముద్రం నుండి చింతకుంట వరకు కాలువలు కబ్జాకు గురైంది ఎవరి హయంలో అని ప్రజలందరికీ తెలుసు. విమర్శ కోసం కాదు ప్రజలకు వివరణ కోసం చెప్తున్నా అన్నారు. సీనియర్ నాయకులు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ని పరిశీలించి నాపై విమర్శలు చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నా, కోరుట్ల మెట్పల్లి ధర్మపురి ఇంటిగ్రేటెడ్ మార్కెట్లు ఇంకా పూర్తి కాలేదు. ఇది రాష్ట్రస్థాయి సమస్య జగిత్యాలలో మాత్రమే పూర్తయి ఇక్కడ ప్రారంభించుకున్నాం .బీట్ బజార్ ప్రాంత రైతులు గంగపుత్రులు,జగిత్యాల రిటైల్ హోల్ సేల్ వ్యాపారస్తులు అందరితో మాట్లాడడం జరిగింది జిల్లా స్థాయి అధికారులతో సైతం మార్కెట్ ప్రారంభం గురించి చర్చించడం జరిగింది. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కాంట్రాక్టర్ కు 9 కోట్ల బకాయిలు పెండింగ్ లో ఉన్నాయి... సీనియర్ నాయకులు ఎలాంటి ప్రాథమిక సమాచారం లేకుండా ఇష్టారీతిన విమర్శలు చేస్తూ ప్రభుత్వం పై నా పై బురద జల్లే ప్రయత్నం చేస్తూ వారి హోదాను వారే దిగజార్చుకుంటున్నారు. వారి పై నాకు గౌరవం ఉంది.

ప్రజలు అన్ని గమనిస్తున్నారు. ఎమ్మెల్యేగా ఉండి యావర్ రోడ్డును 900 మీటర్ల మేర 100 ఫీట్ల వెడల్పు చేయడం జరిగింది , యావర్ రోడ్డు విస్తరణ కు పూర్తిగా కట్టుబడి ఉన్న .అసత్య ప్రచారాలు ఆరోపణలు ప్రజలు నమ్మరు సీనియర్ నాయకులు గతంలో రోడ్ల మంత్రిగా ఉండి అనంతారం బ్రిడ్జికి శంకుస్థాపన చేసి శిలాఫలకం గాలికి వదిలేశారు, పట్టణంలో 14 జోన్ల మార్పు చేయక అనుమతులు రాక ప్రజలు ఇబ్బంది పడ్డారు. ధరూర్ తాటిపల్లి బైపాస్ రోడ్డు రైల్వే గేట్ సమస్య తో 10ఏండ్లు మూతపడింది.

రైతు బజార్ పరిస్థితి చెప్పాల్సిన పనిలేదు. గొల్లపల్లి రోడ్డు విస్తరణ చేస్తే దానికి అడ్డం పడ్డారు. పట్టణంలో మాస్టర్ ప్లాన్ డ్రాఫ్ట్ మాత్రమే తీసుకువస్తే ధర్నాలు చేసి రైతులను రెచ్చగొట్టి అభివృద్ధికి అడ్డం పడ్డారు. నా కృషితోనే యావర్ రోడ్డు 100 ఫీట్లు జీవో తీసుకురావడం జరిగింది. ఇప్పటి నిర్మాణాలు చూస్తే అర్థమవుతుంది. నూక పల్లి ఇందిరమ్మ ఇండ్ల ను మంజూరు చేసి ఎలాంటి పురోగతి లేకుండా మూలకు పడ్డాయి. కవిత గారి సహకారంతో 4500 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు తో నూక పల్లి ఇందిరమ్మ కాలనీకి కొత్త కళ వచ్చింది 34కోట్ల తో మౌలిక సదుపాయాలు కల్పన చేయటం జరిగింది. కవిత గారి ఓటమికి నేను కారణమంటూ అసత్య ప్రచారాలు చేస్తున్నారూ. ఒకరి ఓటమి చూసి సంబరపడే నైజం కాదు నాది .ముఖ్యమంత్రి బిడ్డ ను ఓడించేంత కుతంత్ర వాదిని కాదు. అభివృద్ధి మాత్రమే నా లక్ష్యం. జగిత్యాల అభివృద్ధి పేరిట సొంత లాభం స్వలాభం పొందుతున్నారని విమర్శలు చేస్తున్నారు సీనియర్. సీనియర్ నాయకుల వద్ద వారి దగ్గరి కాంట్రాక్టర్లు అనేకమంది టెండర్లు వేశారు పనులు మాత్రం చేయట్లేదు అలాంటి వారితో పనులు చేసి జగిత్యాల అభివృద్ధికి సహకరించండి. వారు కమిషన్లు ఇస్తే తీసుకుంటే నాకు ఎలాంటి ఇబ్బంది లేదు. నాకు అన్నివిధాలుగా ఆర్థికంగా మంచిగా ఉన్నా. గత 30 ఏళ్లుగా సాయిరాం కన్స్ట్రక్షన్స్ పనులు చేస్తుంది. కోనసీమ కన్స్ట్రక్షన్స్ వారు ఎన్నో పనులు చేశారు వారు ఎవరి మనిషి అని అందరికీ తెలుసు అన్నారు. జగిత్యాల పట్టణ అభివృద్ధి ధ్యేయంగా విస్తృతంగా సేవ చేయడానికి నాణ్యమైన పనులు చేపట్టడానికి ఎక్కడా లేనివిధంగా 4,500 నిర్మాణం కోసం ప్రభుత్వం తో కలిసి పనిచేస్తున్న. త్వరలోనే ధర్మపురి రోడ్డులో గంగపుత్రుల కోసం స్ట్రీట్ వెండింగ్ జోన్ కింద మున్సిపల్ ద్వారా వారికి షాపులు వేయిస్తాను అన్నారు.

జగిత్యాల మున్సిపాలిటీ అవినీతిమయం అని సీనియర్ నాయకులు అంటున్నారు. అవినీతి చేసిన అధికారులపై ఏసీబీ దాడులు విజిలెన్స్ దాడులు జరిగి అవినీతి అధికారులు జైలుకు వెళ్లారు. కొందరు సస్పెండ్ అయ్యారు. నేను ఎమ్మెల్యేగా అధికార పార్టీలో ఉంటే నాకు అవినీతితో సంబంధం ఉంటే వారు జైలుకు వెళ్లేవారా.. నాకు సంబంధం లేదు కనుకనే వారు జైలుకు వెళ్లారు అవినీతి అధికారులు. ప్రజలకు తెలుసు కాబట్టే అన్ని వార్డుల్లో మెజార్టీ ఇచ్చారు. చిన్నచిన్న కాంట్రాక్టర్లు పనిచేయడానికి 15 ఫైనాన్స్, జనరల్ ఫండ్ ఉన్నాయి. ఖ×ణఖీ స్కీమ్ నిబంధనల ప్రకారం 5 కోట్ల పైన మాత్రమే కాంట్రాక్టర్ లు టెండర్ వేసుకోవచ్చు అని అన్నారు. రాయికల్ జగిత్యాల పట్టణ అభివృద్ధికి టెండర్ లు ఇంకా ఆన్లైన్లో తెరిచి ఉన్నాయి సీనియర్ నాయకులు మీ దగ్గర వారితో టెండర్ వేయించి ,పనులు పూర్తి చేసి జగిత్యాల అభివృద్ధికి మీ

వంతుగా కృషి చేయండి. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం అడువల జ్యోతి లక్ష్మణ్ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గట్టు సతీష్, దామోదర్ రావు, జిలానీ, దుమాల రాజ్ కుమార్, జగిత్యాల పట్టణ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ అంబాల రాజమౌళికి ఎల్కతుర్తి కాంగ్రెస్ నేతలు మీడియా మిత్రులు ఘన నివాళి

**ఎల్కతుర్తి జనవరి 27(జనసముద్రం)**

ఎల్కతుర్తి మండల కేంద్రంలో స్వర్గీయ అంబాల రాజమౌళి ఇటీవల అనారోగ్య కారణాల వల్ల మృతి చెందడం పట్ల ఎల్కతుర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు, మీడియా మిత్రులు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక కార్యకర్తలు పాల్గొని రాజమౌళి సేవలను స్మరించుకున్నారు. ఆయన అకాల మరణం కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ, దుఃఖంలో ఉన్న కుటుంబ



సభ్యులకు ధైర్యం చెప్పి తమ సానుభూతిని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీకి, సమాజానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కౌంటింగ్ కేంద్రంలో పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలి ,




**మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 27, 2026 :**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కౌంటింగ్ కేంద్రంలో పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలోని పాత మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్, నామినేషన్, డిస్ట్రిబ్యూషన్, కౌంటింగ్ కేంద్రాలను లక్షెట్టిపేట మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్, మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కౌంటింగ్ కేంద్రంలో అవసరమైన పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మున్సిపల్ ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, నామినేషన్, పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలను ఎన్నికల నిబంధనలకు లోబడి పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో చేపట్టిన పోస్ట్ మార్టం కేంద్రం నిర్మాణ పనులను తెలంగాణ వైద్య విధాన పరిషత్ అధికారి కోటేశ్వర్ తో కలిసి పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలోని వార్డులు, ల్యాబ్, ఓ. పి., రిజిస్టర్లు, పారిశుద్ధ్య పనుల నిర్వహణ ను పరిశీలించారు. అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, పారిశుద్ధ్య నిర్వహణ పక్క బందీగా చేపట్టాలని తెలిపారు. ఆసుపత్రిలోని రోగులతో మాట్లాడుతూ వారికి అందిస్తున్న సౌకర్యాలు, ఆహారం, వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

**మున్సిపల్ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి,**

మంచిర్యాల జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్ల లోని ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, కౌంటింగ్ కేంద్రాన్ని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి అన్వేష్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కౌంటింగ్ కేంద్రంలో పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మున్సిపల్ ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, నామినేషన్, పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలను ఎన్నికల నిబంధనలకు లోబడి పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దామెర గ్రామ మాజీ సర్పంచ్ సోలంకి రాజేశ్వర్ రావు పార్థివ దేహానికి ఘన నివాళి

**నివాళులు అర్పించిన ఆరె కులస్తుల నాయకులు**

**ఎల్కతుర్తి జనవరి 27 జనసముద్రం న్యూస్**



ఎల్కతుర్తి మండలం దామెర గ్రామానికి చెందిన మాజీ గ్రామ సర్పంచ్ సోలంకి రాజేశ్వర్ రావు గత కొన్ని నెలల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మరణించాడు. విషయం తెలుసుకున్న ఆరె కులస్తుల సంగం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన మాజీ చైర్మన్ ఆరెకుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నాగూర్ల వెంకన్న మరియు తెలంగాణ రైతు రక్షణ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు, తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్, రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేష్, రాష్ట్ర నాయకులు కౌడగాని నరసింహారావు, ఆరె కుల రాష్ట్ర కార్యదర్శి సుఖినే సంతాజి, ఆరె కుల జిల్లా సహాయ కార్యదర్శి అంబిర్ శ్రీనివాస్, ఆరె కుల మండల అధ్యక్షుడు కుడితాడి రాజు, బూర్గుల రామారావు, గ్రామ శాఖ అధ్యక్షుడు కధం రాజు, కారెట్లపల్లి నగేష్, మోరే బాబురావు, కారెట్లపల్లి రమేష్, సుకినే చిరంజీవి, వరికెల రాజేశ్వరరావు, అంబీర్ చందర్రావు, కార్యకర్తలతో కలిసి సోలంకి రాజేశ్వర్ రావు పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి అంతక్రియలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరె కులస్తుల సంఘం నాయకులు మాట్లాడుతూ, గ్రామాభివృద్ధి ప్రజాసేవలో సోలంకి రాజేశ్వర్ రావు చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు ఆయన మరణం పట్ల గ్రామానికి తీరని లోటని పేర్కొన్నారు ఈ దుఃఖ సమయంలో వారి కుటుంబ సభ్యులకు ఆరె కులస్తుల తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# యాసిడ్ దాడులు.. నిందితుల ఆస్తులను ఎందుకు వేలం వేయకూడదు: సుప్రీం కోర్టు

యాసిడ్ దాడుల కేసుల్లో నిందితుల ఆస్తులను వేలం వేసి బాధితులకు పరిహారంగా ఎందుకు ఇవ్వకూడదని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. జీవితాంతం చికిత్స, పునరావాసం కోసం ప్రస్తుతం బాధితులకు అందజేస్తున్న పరిహారం (కనీసం రూ.3 లక్షలు) సరిపోదని పేర్కొంది. ఈ విషయంలో మెరుగైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించింది. ఈ దారుణమైన నేరాలను నివారించేందుకు అసాధారణమైన శిక్షలు అవసరమని, ఈ దిశగా చట్టంలో మార్పులు చేయాలని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ సూచన చేశారు. యాసిడ్ దాడి బాధితురాలు షాహీన్ మాలిక్ దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని సుప్రీం ధర్మాసనం విచారించింది. బలవంతంగా యాసిడ్ తాగించిన ఘటనల్లో బాధితులకు తగిన పరిహారం, వైద్య సంరక్షణ సహా ఇతర ఉపశమనాలు లభించేలా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. తనపై జరిగిన యాసిడ్ దాడి కేసులో ఇప్పటికే 16 ఏళ్లు పోరాడానని, కానీ.. ట్రయల్ కోర్టులో నిందితులందరూ నిర్దోషులుగా విడుదలయ్యారని ఆమె ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఈ కేసులో పోరాడుతూ తన జీవితంలో విలువైన కాలాన్ని కోల్పోయానని చెప్పారు. అయితే.. బాధితురాలి తరఫున హైకోర్టులో మంచి న్యాయవాది ఈ కేసును వాదించేలా సర్వోన్నత న్యాయస్థానం చర్యలు తీసుకుంటుందని సీజేఐ హామీ ఇచ్చారు.

ఏడాది వారీగా యాసిడ్ దాడుల కేసులు, కోర్టుల్లో వాటి ప్రస్తుత స్థితి, బాధితుల కోసం చేపట్టిన పునరావాస కార్యక్రమాల వంటి వివరాలను అందజేయాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సుప్రీం కోర్టు ఆదేశించింది. బాధితులతో బలవంతంగా యాసిడ్ తాగించిన కేసుల వివరాలను కూడా అందించాలని చెప్పింది. బాధితుల విద్యార్హత, ఉద్యోగం, వైవాహిక స్థితి, వైద్య చికిత్స, దానికి అయిన లేదా అయ్యే ఖర్చుల వివరాలను కూడా సమర్పించాలని తెలిపింది. నాలుగు వారాల్లోగా వివరాలను అందజేయాలని ఆదేశించింది.

# మండల సమాఖ్య ఆధ్వర్యంలో వ్యాపార అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ

**తూర్పుగోదావరి జిల్లా, సీతానగరం, జనసముద్రం, జనవరి 27 :**



సీతానగరం మండల సమాఖ్య కార్యాలయంలో ఎన్.ఆర్.ఎల్.ఎం, బి.డి.పి కార్యక్రమంలో భాగంగా, మండల సమాఖ్య అధ్యక్షురాలు కందికట్ల అరుణ కుమారి ఆధ్వర్యంలో కార్యనిర్వహక సభ్యులకు మూడు రోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది.
ఈ శిక్షణలో గ్రామ సంఘాలు, మండల సమాఖ్యలు వ్యాపారాలను ఎలా ప్రారంభించాలి మరియు అభివృద్ధి చేయాలనే అంశాలపై అవగాహన కల్పించి,
వ్యాపారానికి అవసరమైన పెట్టుబడి మూలాలను గుర్తించడం, ప్రస్తుత మరియు భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగానిధులుసమకూర్చుకోవడంపై చర్చించారు.
ఏ.పి.యం సూరమ్మ మాట్లాడుతూ శిక్షణ పొందిన సభ్యులు గ్రామాల్లో పారదర్శకంగా పని చేస్తూ, వ్యాపార పటిష్టతకు కృషి చేయాలని సూచించారు.
శిక్షకులకు సి.సి హరిబాబు సభ్యత్వం, పొదుపు, రుణాలు, వడ్డీ రేట్లు మరియు మార్కెట్ డిమాండ్ వంటి అంశాలను చార్టుల ద్వారా వివరించారు. వ్యాపార విజయంలో పర్యవేక్షణ కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సి.సి.లు వెంకటలక్ష్మి, దార లక్ష్మి, ఈసీ సభ్యులు మరియు గ్రామ సంఘ సహాయకులు పాల్గొన్నారు.

# కార్యకర్తల కుటుంబాలకు టీడీపీ అండ: ఎమ్మెల్యే ఆదిరెడ్డి



**రాజమహేంద్రవరం, సీతానగరం, జనసముద్రం, జనవరి 27 :**
కష్టకాలంలో పార్టీ కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఇటీవల ప్రమాదవశాత్తూ మృతి చెందిన 9వ డివిజన్‌కు చెందిన పార్టీ కార్యకర్త బత్తిన సంతోష్ కుటుంబానికి, పార్టీ తరపున మంజూరైన రూ. 5 లక్షల ప్రమాద బీమా చెక్కును ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంతోష్ వంటి నిబద్ధత గల కార్యకర్తను కోల్పోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు ఐదుగురు కార్యకర్తల కుటుంబాలకు బీమా సొమ్ము అందించినట్లు తెలిపారు. మృతుని భార్య భవ్య భారతికి భవిష్యత్తులోనూ పార్టీ తరపున పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగర మహిళా కమిటీ అధ్యక్షురాలు కోసూరి చండీప్రియ మరియు ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నేడు రాజమహేంద్రవరంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ పర్యటన

**రాజమహేంద్రవరం, సీతానగరం, జనసముద్రం, జనవరి, 27 :**



రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) కమిషన్ చైర్మన్ శ్రీ కే.ఎస్. జవహర్ నేడు రాజమహేంద్రవరంలో పర్యటించనున్నారు.
ఈ మేరకు ఇంచార్జి జిల్లా కలెక్టర్ వై. మేఘా స్వరూప్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఆర్ అండ్ బీ అతిథి గృహంలో ఎస్సీ వర్గాల ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరిస్తారు. మధ్యాహ్నం 2 గంటలకు కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహిస్తారు. జిల్లా అధికారులతో గత ఐదేళ్లుగా ఎస్సీలకు అందుతున్న సంక్షేమ పథకాలు, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలు, భూ సమస్యలు, రిజర్వేషన్లు మరియు బ్యాక్‌లాగ్ ఖాళీల భర్తీపై కమిషన్ ప్రధానంగా చర్చించనుంది. ఈ సమావేశానికి జిల్లా, మండల స్థాయి అధికారులు పూర్తి గణాంకాలతో హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు.

# తిరుపతి ఎస్పీని కలిసిన సీనియర్ ఉపాధ్యాయుడు.



**- విద్యా కుసుమాలకు చదువు పట్ల అవగాహన కల్పించాలని ఆహ్వానం.**
**- సానుకూలంగా స్పందించిన తిరుపతి ఎస్పీ.**
**- ఎస్పి సుబ్బరాయుడు కృతజ్ఞతలు తెలిపిన ఆ ఉపాధ్యాయుడు.**

**కుందుర్పి,జనవరి, 27,జనసముద్రం న్యూస్;**
మండల కేంద్రమైన కుందుర్పి గ్రామానికి చెందిన ఎంపీపీ మెయిన్ స్కూల్ ఉపాధ్యాయుడు, ఫి,
రాధాకృష్ణమరాజు తన చిరుకాల మిత్రుడును ఈనెల 23న తిరుపతి జిల్లా ఎస్పీని సుబ్బరాయుడును ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.
కుందుర్పి ఎంపీపీ పాఠశాలలో పనిచేస్తున్న సీనియర్ ఉపాధ్యాయుడు ఎస్పీ వారితో కాసేపు మాట్లాడినారు.
తమ పాఠశాలలో విద్యా కుసుమాలకు చదువుపైనా ప్రత్యేక శ్రద్ధ కనబరిచేలా అవగాహన సదస్సు కల్పించడానికి సుబ్బరాయుడుని ఆహ్వానించానని మనం సినీయర్ జర్నలిస్ట్ బి, కోదండ రాములుకు తెలిపారు. తద్వారా ఆయన ఈ విషయంలో సానుకూలంగా స్పందించి రానున్న నెలలో తప్పకుండా మిపాఠశాల విద్యార్థులకు విద్య పైన అవగాహన కల్పించడానికి తాను తప్పకుండా వస్తానని హామీ ఇచ్చారు. అనంతరం తిరుపతిలో వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి దివ్య దర్శనం కోసం సినీయర్ ఉపాధ్యాయుడుకు ఎస్పీ చొరవతో వీఐపీ బ్రేక్ దర్శన సౌకర్యం కల్పించినందుకు ఆయనకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మానవత్వం చాటుకున్న మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు.

**మైలవరం జనవరి 27 జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**



ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం మైలవరం లో మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దివ్యాంగురాలు కె.జ్ఞాపికశ్రీకి చదువు నిమిత్తం 80,000 విలువ గల( హెచ్ పి) కంపెనీ ల్యాప్‌టాప్ అందజేత
సహకరించిన దాత ఎస్.శశిధర్ రెడ్డి (యు ఎస్ ఏ) వారికి కృతజ్ఞతలు తెలిపిన ట్రస్ట్ అధ్యక్షురాలు కోయసుధలి
ఈ సందర్భంగా మదర్ థెరీసా ట్రస్ట్ అధ్యక్షురాలు కోయసుధ మాట్లాడుతూ మదర్ థెరీసా స్ఫూర్తి తో సమాజంలో అనేక సేవకార్యక్రమాలునిర్వహిస్తున్నామని, అందులో భాగంగా దివ్యాంగురాలు కాకి జ్ఞాపికశ్రీ డేటాసైన్స్ పస్ట్ఇయర్ చదువుతూ కొన్నిరోజుల కిత్రం చదువునిమిత్తం ల్యాప్‌టాప్ అవసరమని ట్రస్ట్ ని ఆశ్రయించగా దాత ఎస్.శశిధర్ రెడ్డిఅమెరికా నుండి పంపారని,ట్రస్ట్ కార్యాలయం లో అందించామన్నారు.ఈ సందర్భంగా శశిధర్ రెడ్డికి సుధ కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమం లో ట్రస్ట్ కార్యదర్శిసగ్గుర్తివిజయలక్ష్మి,అరుణ,పేరెంట్స్ రాధారాణి,భవిత సెంటర్ రాధారాణి పాల్గొన్నారు.

# విద్యుత్ ట్రూ అప్ చార్జీలపై ఏపీఈఆర్సి ప్రజాభిప్రాయ సేకరణ




**రాజమహేంద్రవరం, సీతానగరం, జనసముద్రం, జనవరి27 :**
విద్యుత్ ట్రూ అప్ చార్జీల వల్ల సామాన్య ప్రజలు, ముఖ్యంగా అద్దె ఇళ్లలో ఉండేవారు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై మంగళవారం నిర్వహించిన ఏపీఈఆర్సి వీడియో కాన్ఫరెన్స్‌లో ఫిర్యాదులు వెల్లువెత్తాయి. తూర్పుగోదావరి సర్కిల్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో లాయర్ డి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గతంలో నివసించిన వారు వాడిన విద్యుత్‌కు సంబంధించి, ఇప్పుడు కొత్తగా చేరిన అద్దెదారులు ట్రూ అప్ చార్జీలు చెల్లించాల్సి రావడం అన్యాయమని పేర్కొన్నారు. అధిక భారం పడుతున్న ఈ చార్జీలను వెంటనే రద్దు చేయాలని ఆయన కోరారు. దీనిపై స్పందించిన ఏపీఈఆర్ సి చైర్మన్, ఈ సమస్యను సానుకూలంగా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

# బాలా ఆదిత్యస్కూల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జనసముద్రం )(నాయక్) (రాజుపాలెం)**
స్థానిక న్యూ భోజనం బాలా ఆదిత్య స్కూల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమము వందేమాతర గేయముతో ప్రారంభమైనది .విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చిన్నారులు ప్రదర్శించిన జాతీయ నాయకులు వేషధారణలు, ఉపన్యాసములు అందరినీ అలరించారు .
ఈ సందర్భంగా ఎన్ సి సి విద్యార్థులు చేసిన కవాతులు,విన్యాసాలువిద్యార్థులందరినీఆకర్షించాయి .ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ బి సాంబ నాయక్ విద్యార్థులను ఉద్దేశించి గణతంత్ర దినోత్సవం జరుపుకోవటము ఆనందదాయకం. మన రాజ్యాంగం అమలు కాబడిన ఈరోజును గణతంత్ర దినోత్సవం గా జరుపుకుంటాం.
క్రమశిక్షణతో కూడిన విద్య దేశాభివృద్ధికి ,మన జీవనశైలికి పెద్దపీట వేస్తుందని ,మహాత్ముల అడుగుజాడలలో నడవడమే మన కర్తవ్యం అని ప్రతి విద్యార్థి తెలుసుకోవాలి. విద్యార్థినీ విద్యార్థులు అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే పాఠశాల అకడమిక్ డైరెక్టర్ బి సాంబ నాయక్ విద్యార్థులు ఉద్దేశించి మనకు ఆగస్టు 15న స్వాతంత్రము వచ్చినప్పటికీ మనకు పరిపాలన విధానాన్ని అమలు కాబడినది మాత్రము



1950 జనవరి 26 నాడు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ నేతృత్వంలో ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగముగా నిలిచినది .అంతేకాక భారత ప్రజల సంక్షేమమే ప్రధానంగా మన రాజ్యాంగము నిలిచినది ప్రజలకు స్థితిగతులకు అనుకూలంగా సవరణ కూడా చేసుకోవడానికి వీలు కల్పించింది మన రాజ్యాంగం అని తెలిపారు .
గణతంత్ర దినోత్సవం క్రమశిక్షణకు పట్టుదలకు ,ఐక్యతకు అభివృద్ధికి దోహదం చేస్తుంది. మన రాజ్యాంగము అమలు కావడిన రోజు జనవరి 26న కాబట్టి ఆరోజు మన దేశ పరిపాలన విధానము అమలు కాబడింది కావున ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపాధ్యాయ సిబ్బందికి ఉపాధ్యాయేతర సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల ఆపరేషన్ డైరెక్టర్ బి సాంబ నాయక్ విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు .అలాగే పాఠశాల ప్రిన్సిపాల్ కిరణ్ విద్యార్థిని గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలుపుతూ గణతంత్రం అంటే పరిపాలన విధానము ఈరోజు మన దేశమంతటా మన పరిపాలన విధానము మనచే అమలు కాబడినది జనవరి 26 నాడే ఈరోజు త్రివర్ణ పతాకాన్నిరాష్ట్రపతిభవనంలోఆవిష్కరించబడుతుంది. మన భారత సైనికులచే విన్యాసాలు, వైమానిక దళాల ప్రదర్శనలు మరియు భారతదేశానికి అకుంఠిత సేవలు అందించిన వారికి జాతీయ పురస్కారాలు అందించి ప్రోత్సహించేటటువంటి సాంప్రదాయము ఉన్నది. దేశభక్తుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవడమే మన రాజ్యాంగానికి మనం ఇచ్చే గౌరవం .రాజ్యాంగాన్ని అమలు చేయడం మన అందరి కర్తవ్యం .గౌరవించడం మన బాధ్యత ఆచరించడం మన సంప్రదాయం అని ప్రతి ఒక్కరు గుర్తించాలి అని తెలిపారు. నేటి విద్యార్థులే రేపటి భావ్యభారత దేశ పౌరులు గుర్తు చేశారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు వక్తృత్వము వ్యాసరచన మొదలైన పోటీ నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందము విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమంతో దూసుకెళ్తున్న కూటమి ప్రభుత్వం

**-మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్.**
**- కీర్తిరాయునిగూడెంలో రూ.25 లక్షలతో సీసీ రోడ్లకు శంకుస్థాపన.**

**మైలవరం జనవరి 27: జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**
ఎన్డీఏ కూటమి సారథ్యంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంతో దూసుకెళ్తుందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్. పేర్కొన్నారు.
మైలవరం మండలంలోని కీర్తిరాయునిగూడెం గ్రామంలో రూ.25 లక్షలతో సిమెంట్ రహదారుల నిర్మాణానికి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్. మంగళవారం శంకుస్థాపనచేశారు.
యువగళం పాదయాత్ర మూడేళ్ళు పూర్తి అయినసందర్భంగా మైలవరంమండలంలోని కీర్తిరాయునిగూడెంలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్, కేకు కటింగ్ చేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్,



మాట్లాడుతూ బలమైన, సమగ్ర, ప్రపంచ స్థాయిలో పోటీతత్వంగలరాష్ట్రంగాఆంధ్రప్రదేశ్ను తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆదిశగా సీఎం చంద్రబాబుకష్టపడుతున్నారన్నారు.
ప్రభుత్వం అమలు చేసే అభివృద్ధి సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో మరింత సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా సమాజంలోని పేదరిక నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా అన్ని శాఖలు పనిచేసి మెరుగైన



ఫలితాల సాధనకు కృషి చేయాలన్నారు.
పల్లెపండుగ 2.0తో గ్రామాల్లో విస్తృతస్థాయిలో మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే కొన్ని చోట్ల అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ప్రధాని మోడీ ఆశీస్సులు, దార్శనికులు సీఎం చంద్రబాబుసారథ్యం, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారం, మంత్రి నారా లోకేష్ కృషితో నవ్యాంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అక్కల గాంధీ బొడ్డపాటి విజయ్ , మైక్ బాబురావు ,ఎన్డీఏ కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# కొండపల్లిలో పర్యాటక రంగ అభివృద్ధికి కృషి

**- మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్.**
**- ఎంపీ, అధికారులతో కలసి వివిధ ప్రాంతాల పరిశీలన.**

**మైలవరం జనవరి 27: జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**
నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అతి సమీపంలోఉన్నకొండపల్లి,ఇబ్రహీంపట్నంఏరియాల్లో పర్యాటక రంగ అభివృద్ధికి కృషి చేసున్నట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్, వెల్లడించారు.
విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) , పర్యాటక, అటవీ, పురావస్తు శాఖల అధికారులతో కలసి ఇబ్రహీంపట్నం మండలంలోని మూలపాడులో అటవీశాఖ నగరవనాన్ని, పురావస్తు శాఖ పరిధిలోని కొండపల్లి ఖిల్లాను, ఇబ్రహీంపట్నంలో కృష్ణా గోదావరి నదుల కలయిక అయిన పవిత్ర సంగమం ప్రాంతాన్ని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ .మంగళవారం పరిశీలించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్. మాట్లాడుతూ అటవీ పర్యాటకానికి ఆదరణ పెరుగుతున్న నేపథ్యంలో ఎక్కువ మందిని ఆకర్షించాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు.
విజయవాడ నగరానికి, రాజధాని అమరావతికి దగ్గరగా ఉండడంతో దీని అభివృద్ధి కీలకంగా మారిందన్నారు. పశ్చిమ బైపాస్ అందుబాటులోకి రావడంతో అమరావతి నుంచి కూడా ఎక్కువ మంది సందర్శించే అవకాశం ఉందన్నారు. మూలపాడు నుంచి అమరావతికి ఐకానిక్ వంతెన నిర్మాణంతో దీనికి మరింత ప్రాధాన్యం పెరుగుతోందన్నారు. బటర్ ఫ్లై పార్కులో పచ్చని చెట్ల నడుమ, పక్షుల సంచారంతో ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో జిప్ లైన్, ట్రెక్కింగ్ తో ప్రజలు ఇక్కడికి వచ్చి మంచి అనుభూతిని పొందుతున్నారని అన్నారు.



అలాగే పిల్లలు ఆడుకునేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేశారన్నారు. త్వరలోనే జంగిల్ సఫారీ, బర్డ్ వరల్డ్, మరిన్ని ట్రెక్కింగ్ పాయింట్స్ అందుబాటులోకి రానున్నాయన్నారు. ఇక్కడ దాదాపు 300 హెక్టార్లలో అటవీశాఖ భూమి ఉందన్నారు. ఇందులో జూ పార్కు ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపుతున్నట్లు వెల్లడించారు.కొండపల్లి ఖిల్లాపై ఉన్న కోటలో చారిత్రక విశేషాలు మాత్రం ఇప్పటికీ పదిలంగా ఉన్నాయన్నారు. అలనాటి ప్రాభవం కళ్లముందు కదలాడుతూనే ఉందన్నారు. తెలుగునాట పేరొందిన చారిత్రక పర్యాటక ప్రాంతాల్లో కొండపల్లి కోట ముందువరుసలో ఉంటుందన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో కొండపల్లి ఖిల్లా పూర్తిగా శిథిలావస్థకు చేరగా కూటమి ప్రభుత్వ హయాంలో సంవత్సరానికి పైగా శ్రమించి కొండపల్లి కోటకు మరమ్మతులు చేసి మళ్లీ ప్రాణం పోశారన్నారు. హైదరాబాద్ గోల్కొండ తరహాలో కోట గోడలపై లేజర్ షో, త్రీడీ ప్రొజెక్షన్ మ్యాపింగ్ ను పునరుద్ధరణ చేసున్నట్లు పేర్కొన్నారు. రవాణా సదుపాయాలు, మౌలిక వసతులు అభివృద్ధి చేస్తే పర్యాటకంగా కొండపల్లి మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు.
ఆదిశగా కృషి చేస్తామని పేర్కొన్నారు. కొండపల్లి నుంచి కాలిబాట అభివృద్ధికి కూడా నిధులు మంజూరు చేస్తామన్నారు.



కృష్ణ,గోదావరినదులుసంగమించేఇబ్రహీంపట్నంలో ని ఫెర్రి ఎగువ ప్రాంతమైన 'పవిత్ర సంగమం'ను పర్యాటకప్రాంతంగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. గత కృష్ణా పుష్కరాలను పురస్కరించుకుని ఇక్కడ రివర్ ఫ్రంట్ ఘాట్లను నిర్మించారన్నారు. అప్పట్లో ఇక్కడ కృష్ణా హారతులు చూసేందుకు రాష్ట్రం నలుమూలల నుంచిపర్యాటకులు వచ్చేవారన్నారు. పర్యాటకుల కోసం బోటింగ్ పాయింట్‌ను ఏర్పాటు చేశారన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమరావతి విధ్వంసంతో పాటే పవిత్ర సంగమాన్ని కూడా నిర్వీర్యం చేశారన్నారు. దీనికి కూడా పూర్వవైభవం తెచ్చేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు.
ఈ ప్రాంతం పర్యాటకంగా అభివృద్ధికి విజన్ 2047 డాక్యుమెంట్లోకూడా ప్రతిపాదించినట్లు వెల్లడించారు. ఈ విషయాలు అన్నింటినీ సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామని అన్నారు.
యువగళం పాదయాత్ర మూడేళ్లు పూర్తి అయిన సందర్భంగా కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) , మైలవరం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జి నూతులపాటి బాలకోటేశ్వరరావు(బాల),వివిధ శాఖల అధికారులు, కూటమినేతలు, తదితరులు పాల్గొన్నారు.

# 10 వ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సభలు

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్,జనవరి27:**
ఒంటిమిట్ట మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం10వతరగతివిద్యార్థులకుఘనంగావీడ్కోలు సభలు నిర్వహించారు. తమ తీపి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ విద్యార్థులు పాఠశాలలకు హాజరై, ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి డా.వల్లూరు బ్రహ్మయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలైన ఒంటిమిట్ట, రాచపల్లిలో హాజరై విద్యార్థులను ఉద్దేశపూర్వకంగా ప్రసంగించారు. 10వ తరగతి పరీక్షలు రాసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, పరీక్షలో ఉత్తీర్ణత వచ్చిన తర్వాత ఏ విద్యను అభ్యసిస్తే ఏ ఉద్యోగ అవకాశాలు ఉంటాయో వివరంగా తెలిపారు.




"పరీక్షల సమయంలో మానసిక శాంతి, సమయ నిర్వహణ ముఖ్యం. ఉత్తీర్ణత తర్వాత ఇంటర్మీడియట్, డిప్లొమా కోర్సులు చేస్తే మంచి ఉద్యోగాలు దక్కుతాయి" అని సలహా ఇచ్చారు.అన్ని పాఠశాలల్లో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, పాటలు,



నృత్యాలు ప్రదర్శించారు.
పాఠశాల ప్రధానోపాధ్యాయులు అందించిన విందు భోజనాన్ని స్వీకరించారు.
ఈ కార్యక్రమాల్లో పాఠశాలఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఘనంగా పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలి..!
## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి





**జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 27;**
తెలుగుదేశంపార్టీ సంస్థాగతంగా మరింత బలోపేతానికి అందరూ పాటుపడాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచించారు. మంగళవారం మాచర్ల పట్టణం లోని మానుకొండ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన బూత్, యూనిట్, క్లస్టర్ ఇన్చార్జులతో నిర్వహించిన వర్క్ షాప్ నందు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని దిశానిర్దేశం చేశారు.

**ఈసందర్భంగాకార్యక్రమాన్ని ఉద్దేశించిఆయన మాట్లాడుతూ.**
టిడిపి విధానాలను, అధిష్టానం సూచించిన కార్యక్రమాలను, ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాల ప్రచారం ద్వారా జరిగిన మంచిని ప్రజల్లోకి ఎలా తీసుకువెళ్లాలి అన్న పలు అంశాలపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెవుటూరు ప్రమాదకరంగా మారిన హైవే రోడ్డు

**మైలవరం జనవరి 27 :జన సముద్రం న్యూస్ ప్రతినిధి:**
ఎన్టీఆర్ జిల్లా జి కొండూరు మండలంలోని చెవుటూరు జాతీయ రహదారి మలుపు వద్ద రహదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తున్నారు రింగ్ నుంచి గ్రామాల్లోకి వెళ్లే మార్గంలో పిచ్చి మొక్కలు ప్రచార బోర్డులు అడ్డంగా ఉండటంతో రహదారి సరిగా కనిపించడం లేదు జాతీయ రహదారి కావడంతో భారీ వాహనాలు వేగంగా వస్తూ ఉండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అధికారులు ఇకనైనా చర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామ ప్రజలు కోరుచున్నారు



## పెన్షనర్ల సమస్యలు సత్వరం పరిష్కరిస్తాం: డీటీవో సత్యనారాయణ



**రాజమహేంద్రవరం రూరల్, సీతానగరం, జనసముద్రం, జనవరి 27 :**
పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వ ఆదేశాల మేరకు సత్వరమే పరిష్కరిస్తున్నట్లు తూర్పుగోదావరి జిల్లా ఖజానా అధికారి ఎన్. సత్యనారాయణ తెలిపారు. ధవళేశ్వరం పెన్షనర్స్ అసోసియేషన్ 36వ వ్యవస్థాపక దినోత్సవం సంఘ అధ్యక్షులు యర్రమోతు ధర్మరాజు అధ్యక్షతన ఘనంగా జరిగింది. జిల్లాలోని 9 వేల మంది పెన్షనర్లలో ఇప్పటికే 6 వేల మందికి డీఆర్ జమ అయ్యిందని, మిగిలిన వారికి ఈ నెలాఖరులోగా అందుతుందని డీటీవో స్పష్టం చేశారు. ఏవైనా ఇబ్బందులుంటే నేరుగా కలవవచ్చని సూచించారు. అసాంఘిక శక్తుల నిర్మూలనకు విశ్రాంత ఉద్యోగులు సహకరించాలని, 'మైత్రీ పోలీస్' వ్యవస్థలో భాగస్వాములు కావాలని సి.ఐ టి. గణేష్ కోరారు. గత ప్రభుత్వం డీఏ, డీఆర్‌లు సకాలంలో ఇవ్వక విశ్రాంత ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేసిందని ఏపీఎస్‌జీఆర్‌ఈఏ నాయకులు విమర్శించారు. ఈ సందర్భంగా డీటీవో సత్యనారాయణ, సి.ఐ గణేష్‌తో పాటు సీనియర్ సభ్యులు ఒగ్గు వెంకట రామారావు, కొంజెర్ల వెంకటరత్నంలను సంఘం సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి దువ్వూరి కామేశ్వరశర్మ, కోశాధికారి ఉర్రింకల సత్యనారాయణ మరియు ఇతర ప్రతినిధులు, పెన్షనర్లు పాల్గొన్నారు.

## 16వ వార్డు లో జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 27;**
77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని16వ వార్డు సచివాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.
ఈ కార్యక్రమంలో వార్డు ఇన్చార్జ్ సంబోజు వేణు, వార్డు అధ్యక్షుడు అడిగొప్పల విజయ్, ఉపాధ్యక్షుడు రాయపాటి శ్రీనివాసరావు, సచివాలయం అడ్మిన్ రమ్య మేడమ్, వీఆర్వో అనిత మేడం మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## 24,25 వార్డు లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 27;**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని 24, 25 వ వార్డులోని సోమిరెడ్డి బజార్ లో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమం జరిగింది.
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు - బాలు నాయక్, ఖబీర్ మాస్టార్, సహచర ఉపాధ్యాయులు, 24వ వార్డు ఇంచార్జ్ కోమటి వీరు, 25 వ వార్డు ఇంచార్జ్ దొడ్డా చందు, వార్డు నాయకులు పాల్గొనటం జరిగింది.

## 14,15,16,17 వార్డుల లోని సచివాలయాల నందు జరిగిన రిపబ్లిక్ డే వేడుకలు

**జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 27;**
మాచర్ల పట్టణంలోని 14,15,16,17 వార్డుల్లో గల సచివాలయాలలో గణతంత్ర దినోత్సవ కార్యక్రమం జరిగింది.
ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యాగంటి మల్లిఖార్జునరావు, మద్దిగడుపు వెంకటరామిరెడ్డి, మాచర్ల పట్టణ మాజీ మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు, వార్డు అధ్యక్షులు, బూత్ ఇన్చార్జ్ లు, సచివాలయం సిబ్బంది, మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.



## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన సర్నాల తిరుపతిరావు





**మైలవరం జనవరి 27: జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**
ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం మైలవరంలో జిల్లా పరిషత్ బాలికల కళాశాలలో పదో తరగతి విద్యార్థినిలకు స్టడీ మెటీరియల్స్ పుస్తకాలు అందజేయడం జరిగింది. గవర్నమెంట్ స్కూల్స్ లో చదివి ఉన్నత స్థాయి వరకు వెళ్లాలని స్టేట్ లెవెల్ జిల్లా లెవెల్ లో మార్కులు సంపాదించాలి పిల్లలకు సూచించారు .
వైఎస్ఆర్సిపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి, విజయవాడ తూర్పు, సెంట్రల్ నియోజకవర్గల పార్లమెంట్ పరిశీలకులు సర్నాల తిరుపతిరావు పాటుగా మైలవరం గ్రామ సర్పంచ్ మంజుభార్గవి,ఉపాధ్యాయులు, మల్లాది మహేష్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పరుగులో 'డైమండ్' మెరుపు: స్టేట్ లెవల్ ఛాంపియన్‌షిప్‌లో గోల్డ్ మెడల్ సాధించిన ' షేక్ ఆలియా'

**విజయవాడ: జనసముద్రం ప్రతినిధి సురేష్**
క్రీడా రంగంలో విజయవాడ చిన్నారులు తమదైన ముద్ర వేస్తున్నారు. స్థానిక యు.ఎస్. డైమండ్ ఫిట్‌నెస్ సెంటర్ లో శిక్షణ పొందుతున్న క్రీడాకారిణి, అద్భుతమైన ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పరుగు పందెంలో స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది.

**వివరాల్లోకి వెళ్తే..**
మోడ్రన్ పెంటతలాన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన '8వ ఆంధ్రప్రదేశ్ ఇంటర్ డిస్ట్రిక్ట్ మోడ్రన్ పెంటతలాన్ లేజర్ రన్నింగ్ ఛాంపియన్షిప్ - 2025' లో ఆమె తన సత్తా చాటింది. ఎన్టీఆర్ జిల్లా తరపున అండర్-9 విభాగంలో పాల్గొన్న ఈ చిన్నారి, తోటి క్రీడాకారులతో హోరాహోరీగా తలపడి ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని సాధించింది.
వరుస విజయాలతో దూకుడు కేవలం ఈ ఒక్క పోటీలోనే కాకుండా, గతంలో జరిగిన సాహితి స్పోర్ట్స్ ఫెస్టివల్‌లో కూడా అథ్లెటిక్స్ పరుగు పందెంలో పాల్గొని తన ప్రతిభను నిరూపించుకుంది.
వరుసవిజయాలతోదూసుకుపోతున్న ఈ చిన్నారిని చూసి తల్లిదండ్రులు మరియు కోచ్‌లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.
"చిన్న వయసులోనే క్రమశిక్షణతో కూడిన శిక్షణ, పట్టుదలఉంటే ఎంతటి విజయాన్నైనా సాధించవచ్చని ఈ చిన్నారి నిరూపించింది." అని డైమండ్ ఫిట్‌నెస్ సెంటర్ ప్రతినిధులు పేర్కొన్నారు.
రాష్ట్ర స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించి, జిల్లాకు కీర్తి ప్రతిష్టలుతెచ్చినఈ బాల క్రీడాకారిణిని తల్లిదండ్రులు, షేక్ భాష హేమ, పలువురు క్రీడాకారులు, తాత అమ్మమ్మ, అరుణ, మహేష్, మేన మామయ్య లు రాజేష్, మనోజ్, ప్రముఖులు అభినందిస్తున్నారు. భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా మెడల్స్ సాధించాలని ఆకాంక్షిస్తున్నారు.



## ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పర్యవేక్షణలో పశుసంవర్ధక శాఖ శిబిరం పాల్గొన్న నాగేశ్వరరెడ్డి,వేణుగోపాలరెడ్డి

**మైలవరం జనవరి 27 : జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**
ఎన్టీఆర్ జిల్లా రెడ్డిగూడెం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పశు ఆరోగ్య శిబిరం పశుపోషకులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచింది.
ఈశిబిరంలో రైతుల మిత్రుడు ముప్పిడి నాగేశ్వరరెడ్డి, మండల పార్టీ అధ్యక్షు డు వేణుగోపాల రెడ్డిపాల్గొని, రైతులుపశపోషకులనుఉద్దేశించిమాట్లాడారు.

**ఈ సందర్భంగా నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ,**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పశుపోషకుల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందని అన్నారు. పశువుల ఆరోగ్యం మెరుగుపడితేనే రైతు ఆర్థికంగా బలపడతాడన్న దృష్టితో, రాష్ట్రవ్యాప్తంగా పశువుల కోసం అనేక వినూత్న పథకాలు అమలులో ఉన్నాయని తెలిపారు.
పశువులకు ఉచిత వైద్య పరీక్షలు, టీకాలు, ఆరోగ్య సలహాలు, మందుల పంపిణీ వంటి సేవలను ప్రభుత్వం నిరంతరం అందిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలవల్ల పశువుల వ్యాధులు నియంత్రణలోకి వస్తున్నాయని, పాలుపాల ఉత్పత్తి పెరుగుతోందని చెప్పారు.అలాగే, నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్, పరివేక్షణలో పశు సంవర్ధకశాఖమరింతసమర్థవంతంగా పనిచేస్తోందని, గ్రామీణ ప్రాంతాల వరకు పశువైద్య సేవలు చేరుతున్నాయని తెలిపారు. పశుపోషకులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా, ప్రభుత్వ పథకాల ఫలాలు నేరుగా అందేలా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. ఈ శిబిరం ద్వారా రైతులకు ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందన్న నమ్మకం మరింత బలపడిందని, పశుపోషకులు ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని నాగేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు.
పశు ఆరోగ్య శిబిరంలో గ్రామ పశుపోషకులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ప్రభుత్వ సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు.





## ఆలోచనల సంగమం అభివృద్ధికి మార్గం మెగా కామర్స్ కాన్‌క్లేవ్ 2026

**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి,జనవరి 27**
కామర్స్ విద్యార్థులు, అధ్యాపకులు, అలుమ్ని మరియు పరిశ్రమ నిపుణులను ఒకే వేదికపైకి తీసుకువచ్చిన మెగా కామర్స్ కాన్‌క్లేవ్2026 అనూహ్య విజయాన్ని సాధించింది. ఇటీవల ఘనంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా 300 మందికి పైగా విద్యార్థులు, అధ్యాపకులు మరియు సీనియర్ ప్రొఫెషనల్స్ పాల్గొన్నారు.
కాన్‌క్లేవ్ ప్రధాన లక్ష్యంగా కామర్స్ విద్యార్థులకు సరైన కెరీర్ మార్గనిర్దేశం, అధ్యాపకుల సేవలకు గౌరవం,అలుమ్నివిద్యార్థులఅనుసంధానం బలోపేతం చేయడం నిలిచింది. వివిధ సెషన్ల లో సీనియర్ ప్రొఫెషనల్స్ తమ అనుభవాలను పంచుకుని విద్యార్థులకు విలువైన సూచనలు అందించారు.

**నిర్వాహకుల వ్యాఖ్య**
మెగా కామర్స్ కాన్‌క్లేవ్2026 కన్వీనర్లు వంగా రాజేంద్ర ప్రసాద్, పి.వి. రమణ కుమార్, చార్జాల రఘు, కె.వి. రెడ్డి మరియు జయశంకర్ మాట్లాడుతూ,
"కామర్స్ వర్గాన్ని ఒకే వేదికపైకి తీసుకువచ్చి, విద్యార్థులకు సరైన దిశానిర్దేశం చేయాలన్నదే మా ప్రధాన లక్ష్యం. అధ్యాపకులు, అలుమ్ని, విద్యార్థుల సహకారంతో మెగా కామర్స్ కాన్‌క్లేవ్2026 అనూహ్య విజయాన్ని సాధించింది" అని తెలిపారు.




మెగా కామర్స్ కాంపైయిన్ లో మాజీ ప్రిన్సిపల్ మరియు కామర్స్ అధ్యాపకుడైన నబిగఖాన్ ని సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

**అతిథుల ప్రసంగాలు**
ఈ కార్యక్రమానికి అతిథులుగా హాజరైన హనుమంతరాజు విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మక ప్రసంగం చేసి, ప్రొఫెషనల్ కెరీర్ లో క్రమశిక్షణ, నిబద్ధత, నిరంతర అభ్యాసం ఎంత ముఖ్యమో వివరించారు.
అలాగే తిరుపతయ్య చార్టెడ్ అకౌంటెంట్ కోర్సు ప్రాధాన్యత, అవకాశాలు, భవిష్యత్ కెరీర్ మార్గాలపై విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పించారు.



కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

విజయరంజన్ సి ఎం ఎ కోర్సు యొక్క ప్రాముఖ్యత, పరిశ్రమల్లో ఉన్న అవకాశాలను వివరించారు.
ఈ సందర్భంగా భాస్కర్ రావు మరియు నభికాన్ తమ పాత విద్యార్థులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనడం తమకు గర్వకారణమని తెలిపారు. అలాగే పలువురు సీనియర్ కామర్స్ అధ్యాపకులు కూడా హాజరై ఈ కాన్‌క్లేవ్ విజయానికి తమ వంతు సహకారం అందించారు.
కామర్స్ వర్గానికి దిశానిర్దేశం చేసే వేదికగా ఈ మెగా కామర్స్ కాన్‌క్లేవ్2026 నిలిచిందని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.

## ప్రతి విద్యార్థి ఇష్టంతో చదివితే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చు



**జనసముద్రంన్యూస్, మాచర్ల,పల్నాడు జిల్లా, జనవరి 27;**
ప్రతి విద్యార్థి ఇష్టంతో చదివితే జీవితంలో తమ అనుకున్నది సాధించి ఉన్నత శిఖరాలను చేరుకోగలరని మాచర్ల మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) అల్లి సురేష్, ఏపీ ఆర్ డి సి సంస్కృత అధ్యాపకులు కోడెల పూర్ణచంద్రరావు అన్నారు. మంగళవారం మాచర్ల పట్టణం లోని రైల్వేగేటు వద్ద ఉన్న జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన ఫేర్వెల్ సమావేశానికి ముఖ్య అతిథులుగా అల్లి సురేష్, పూర్ణచంద్రావు హాజరయ్యారు.
సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషా మల్లిఖార్జునరావు అధ్యక్షత వహించారు.
ఈ సందర్భంగా ముఖ్య అతిథులు పదవ తరగతి విద్యార్థినీలకు పలు సూచనలు చేశారు. పరీక్షలు అంటే భయం వీడాలని, భయం లేకుండా చదవాలని తెలిపారు. గత సంవత్సరం 10వ తరగతి పరీక్షల్లో ప్రభుత్వపాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించారన్నారు. ఇదే పాఠశాలకు చెందిన షేక్ సమీరా 596 మార్కులతో రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు సాధించిందని గుర్తు చేశారు. మరో అతిథి సీనియర్ జర్నలిస్ట్, వాసవి క్లబ్ రీజనల్ ఛైర్మన్ ఓరుగంటి చెన్నకేశవరావు మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి తమ భవిష్యత్తు పై లక్ష్యాలను ఏర్పరచుకొని బాగా చదివి, తల్లిదండ్రులకు, గురువులకు తాము చదువుకున్న పాఠశాలలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.
కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయుడు పల్చూరి నరసింహారావు,నాగరాజుఉపాధ్యాయునీ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.
కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీలు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి

## గ్రామ స్థాయి నుంచే పార్టీ పటిష్ఠతకు "వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ" అడుగులు

### గ్రామస్థాయిలో వై.యస్.ఆర్.సి.పి మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా గ్రామ కమిటీల నియామకం.

**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి,జనవరి 27**
మాచర్ల నియోజకవర్గం మాచర్ల మండలంలోని పలు గ్రామాలకు సంబంధించి పల్నాడు జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మరియు పిన్నెల్లి వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీల నియామకం పూర్తి చేసిన అనంతరం మాచర్ల పట్టణంలోని వై.యస్.ఆర్.సి.పి కార్యాలయం సిబ్బందికి అందజేసిన వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మిరెడ్డి సుబ్బారెడ్డి, జూలకంటి వీరారెడ్డి, కోట్ల పాపిరెడ్డి, పోతిరెడ్డి కోటిరెడ్డి, గాదె శ్రీనివాస్ రెడ్డి, హనుమిరెడ్డి, నాగేండ్ల రామమోహన్ రావు, కొండా శివలింగ రాజు, కొప్పుల శ్రీనివాస్ రెడ్డి, బాసాని లక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలోని మిగతా గ్రామాల్లో కూడా గ్రామస్థాయి కమిటీల నియామకంలో వై.యస్.ఆర్.సి.పి నాయకులు, కార్యకర్తలు అందరూ ఉత్సాహంగా పాల్గొంటున్నారని తెలిపారు.



## రామసముద్రం లో రచ్చబండ కార్యక్రమం

**జనసముద్రం న్యూస్, మదనపల్లి,27 జనవరి:**

మంగళవారం ఉదయం,మదనపల్లి నియోజకవర్గం రామసముద్రం మండలం ఆర్ నడింపల్లి పంచాయతీ లో మండల పరిశీలకులు తట్టి శ్రీనివాసులు రెడ్డి గారు, మండల అధ్యక్షులు కేశవ రెడ్డి గారు, ఎంపీపీ రమణ రెడ్డి గారు, జడ్పీటీసీ రామచంద్ర రెడ్డి గారు ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో సర్పంచ్ ఆదినారాయణ, ఎంపీటీసీ రెడ్డెప్ప, మదనపల్లి మార్కెట్ కమిటీ మాజి డైరెక్టర్స్ ప్రకాష్ రెడ్డి, మాధవ రెడ్డి,యూత్ అధ్యక్షులు బాలాజీ, మదనపల్లి పట్టణం నుంచి వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు ఇర్ఫాన్ ఖాన్, వైస్సార్ టీయూసీ అధ్యక్షులు సాంబశివా రెడ్డి, అన్నమయ్య జిల్లా సోషల్ మీడియా సెక్రటరీ ఆవుల సోమశేఖర్ రెడ్డి, వైసిపి నాయకులు మల్లెల సుబ్రహ్మణ్యం రెడ్డి, వైసిపి నాయకులు తట్టి రెడ్డిశేఖర్ రెడ్డి గ్రామ కార్యకర్తలు శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ గంగప్ప, కుమార్, అరుణకుమార్, టి ఈశ్వరప్ప,నరసిములు, గోపాల్, మంజు, వెంకటరమణ, రెడ్డి శేఖర్, కదిరిప్ప, రామకృష్ణ, విజయకుమార్, రఘునాథ్, మల్లప్ప, వాలీప్ప, నారాయణప్ప మరియు పార్టీ కార్యకర్తలు, అభిమానులు ప్రజలు పాల్గొన్నారు

మంగళవారం నాడు 12 గంటలకు రామసముద్రం మండలం, పెద్దకూరపల్లి పంచాయతీ లో మండల పరిశీలకులు తట్టి శ్రీనివాసులు రెడ్డి గారు, మండల అధ్యక్షులు కేశవ రెడ్డి గారు, ఎంపీపీ రమణ రెడ్డి గారు, జడ్పీటీసీ రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో సర్పంచ్ రెడ్డెప్ప నాయుడ,గ్రామ నాయకులు దొరబాబు, విజయకుమార్, సర్దార్ బాషా, హరిప్రసాద్, సుబ్రహ్మణ్యం, వీరాంజనేయులు, గుణశేఖర్, సోమశేఖర్, గోవిందు, చెంగాలీరాయుడు, రాజేష్, జయప్రకాశ్, భరత్ కుమార్, రామకృష్ణ మరియు పార్టీ కార్యకర్తలు, అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

మంగళవారం నాడు మధ్యాహ్నం రామసముద్రం మండలం కురిజాల పంచాయతీ బరిదేపల్లి లో మండల పరిశీలకులు తట్టి శ్రీనివాసులు రెడ్డి , మండల అధ్యక్షులు కేశవ రెడ్డి, ఎంపీపీ రమణ రెడ్డి,



జడ్పీటీసీ, రామచంద్ర రెడ్డి గారు ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో సర్పంచ్ ఆనంద , మండల ఉపాధ్యక్షులు కృష్ణప్ప,బీసీ సెల్ అధ్యక్షులు రెడ్డి వీరే గౌడ్, గ్రామ నాయకులు వెంకటరమణ నాయుడు, శంకర్ నాయుడు, నాగరాజు, చెన్నకేశవ, రెడ్డెప్ప, గంగాధర్, విశ్వనాథ్, శివ, నారాయణ స్వామి, లక్ష్మీపతి, రెడ్డిరాజు, ప్రకాష్, అమరప్ప మరియు పార్టీ కార్యకర్తలు, అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

## యూరియా పంపిణీలో గందరగోళం- వెంగంవారి పల్లి నిమ్మనపల్లి మండలం

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 27 జనవరి:-**

అన్నమయ్య జిల్లా మదనపల్లి నియోజకవర్గం నిమ్మనపల్లి మండలం వెంగశీమారు పల్లి గ్రామపంచాయతీలో రైతు భరోసా కేంద్రంలో యూరియా పంపిణీలో గందరగోళం. యూరియా పంపిణీ చేస్తారన్న సమాచారం అందడంతో గ్రామంలోని పక్క గ్రామంలోని రైతులందరూ రైతు భరోసా కేంద్రం వద్దకు రైతులు ఉదయమే బారులు తీరారు. కేంద్రానికి చేరుకున్న 200 బస్తాల యూరియా వచ్చిన రైతులకు ఏమాత్రం సరిపోదు. అగ్రికల్చర్ అసిస్టెంట్ దిక్కుత్వతల స్థితిలో పోలీస్



బందోబస్తుతో వచ్చిన బస్తాలను పంపిణీకి సిద్ధమయ్యారు. ఇకనైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి వరి పంటకు సరిపడా యూరియా పంపిణీ చేసే దిశగా



చర్యలు చేపట్టాలని రైతులు ఆవేదనలు వ్యక్తం చేశారు. ఆఖరికి రైతులు యూరియా బస్తాలు లేకుండానే స్లిప్పులతోనే వెనుతిరిగారు.

## ఐక్యతతోనే జర్నలిస్టుల అభివృద్ధి సాధ్యం
## ఏపీయూడబ్ల్యూజేఎఫ్ జీలుగుమిల్లి

**జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతి నిది**
**జీలుగుమిల్లి, జనవరి 27:**

జీలుగుమిల్లి మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీయూడబ్ల్యూజేఎఫ్) సమావేశం నిర్వహించారు.
ఈ సమావేశంలో పాల్గొన్న జర్నలిస్టులంతా ఐక్యంగా ముందుకు సాగాలని, వృత్తిలో
 ఎదుర్కొంటున్న సమస్యలపై పరస్పరం అండగా నిలవాలని పిలుపునిచ్చారు.
ప్రస్తుత పరిస్థితుల్లో జర్నలిస్టులు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారని,వాటిని సమిష్టిగా ఎదుర్కొనడమే ఏకైక మార్గమని నాయకులు పేర్కొన్నారు.
 వచ్చే నెలలో నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించనున్న ఏపీయూడబ్ల్యూజేఎఫ్ సమావేశాన్ని జయప్రదం చేసే దిశగా అందరూ సమన్వయంతో పనిచేయాలని ఈసందర్భంగానిర్ణయం తీసుకున్నారు.
ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టులు నెలటూరి అప్పారావు, కొప్పుల సాయి, నక్కా శ్రీనివాస్, చాపల లక్ష్మణ్, మర్రి జాన్ మోసెస్,



ఓబిలిశెట్టి రవి, కూరాకుల సత్యనారాయణ, మేకల మంగరాజు,కడిమిసాయి, జాలా వంశీ, మారుముడి జయంత్,బట్టుసందీప్,కూరాకులరామాంజనేయులు, వారిగేటి బెంజ్, బల్లె రవికుమార్, మరీదు మంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నిమ్మనపల్లి మండలంలో రచ్చబండ



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 27 జనవరి:-**

మదనపల్లి నియోజకవర్గం నిమ్మనపల్లి మండలం సామకోటవారిపల్లి మరియు వెంగంవారిపల్లి పంచాయతీ నందు వైఎస్ఆర్సిపి వార్డు కమిటీ మరియు అనుబంధ విభాగాల కమిటీలను నిమ్మనపల్లి మండల అబ్జర్వర్ ఎస్ఈసి మెంబర్ షమీం అస్లం, మరియు నిమ్మనపల్లి మండల్ కన్వీనర్ శ్రీనివాసులు రెడ్డి , ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఆర్ ఐ రమణారెడ్డి క్లస్టర్ అబ్జర్వర్ రెడ్డి శేఖర్ రెడ్డి , పంచాయతీ అబ్జర్వర్ బి శ్రీనివాసులు రెడ్డి మండల్ ఐటి విభాగం ఇన్చార్జ్ భాను ప్రకాష్, మరియు పెద్ద సంఖ్యలో వైఎస్ఆర్సిపి శ్రేణులు నాయకులు కార్యకర్తలు పాల్గొని కమిటీ కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.

## గ్రామస్థాయి నుండి జిల్లా సాధన ఉద్యమాన్ని నిర్మిస్తాం
## జిల్లా సాధన జేఏసీ నాయకుల ప్రతిజ్ఞ



**రాయచోటి జనసముద్రం న్యూస్ జనవరి27**

 14 మండలాల కేంద్రంగా రాయచోటి జిల్లాను సాధించడానికి గ్రామస్థాయి నుండి ఉద్యమాన్ని నిర్మిస్తామని రాయచోటి జిల్లా సాధన జేఏసీ నాయకులు ప్రకటించారు. రాయచోటిలోని ఒక ప్రైవేటు హోటల్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో జేఏసీ నాయకుల సమావేశం మంగళవారం సాయంత్రం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జేఏసీ అధ్యక్షులు టి ఈశ్వర్ మాట్లాడుతూ రాయచోటి జిల్లా సాధన కోసం గ్రామస్థాయి నుంచి ఉద్యమాన్ని నిర్మించాలని నాయకులందరికీ సూచించారు. ప్రతి మండలంలో కూడా అన్ని కుల రాజకీయ పార్టీలను ప్రజాస్వామ్యవాదులను విద్యార్థి ఉపాధ్యాయ నాయకులందరినీ కలిపి ప్రతి మండలంలో మండల స్థాయి జేఏసీని ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. సమావేశంలో పాల్గొన్న జేఏసీ నాయకులు తమకు జేఏసీ అప్పగించిన బాధ్యతలను జిల్లా వచ్చేవరకు పోరాడుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ప్రధాన కార్యదర్శి ఎస్ రామాంజనేయులు ఉపాధ్యక్షులు న్యాయవాది రెడ్డయ్య రమేష్ వి. శ్రీనివాసులు జీవానందం ఆనంద్ కుమార్ ఖాదర్ భాషా నాగ ముని విశ్వనాథ నాయక్ నిరంజన్ జగదీష్ శంకర్ నాయక్ చెన్న కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## వార్డెన్ స్వర్ణలతకు ఉత్తమ ఉద్యోగ అవార్డు





**బేస్తవారిపేట జనవరి 27 (జన సముద్రం న్యూస్)**

మార్కాపురం జిల్లా బేస్తవారిపేట మండలంలోని బాలికల వసతి గృహంలో సంక్షేమ అధికారిణిగా విధులు నిర్వహిస్తున్న చప్పిడి స్వర్ణలతను ఉత్తమ ఉద్యోగ అవార్డు వరించింది. జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు ఆమెను ఘనంగా సత్కరించారు. నిబద్ధతతో, సేవాభావంతో విధులు నిర్వహిస్తున్న స్వర్ణలతకు ఈ అవార్డు రావడం ఇది రెండోసారి కావడం విశేషం. గతంలో 2018 సంవత్సరంలో కూడా ఆమెకు ఉత్తమ ఉద్యోగ అవార్డు లభించింది. వసతి గృహంలోని బాలికలను తన సొంత పిల్లలుగా భావిస్తూ, ఓ అమ్మలా ఆదరించి, చదువుతో పాటు నైతిక విలువలు అలవర్చడంలో ఆమె చూపుతున్న కృషికి ఈ గుర్తింపు లభించింది.
ప్రత్యేకించి జిల్లాలోని సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన బాలికలు ఈ వసతి గృహంలో సురక్షిత వాతావరణంలో విద్యనభ్యసించడం ఆమె సేవా దృక్పథానికి నిదర్శనంగా నిలుస్తోంది.
ఈ సందర్భంగా స్వర్ణలత మాట్లాడుతూ, తనకు ఉత్తమ ఉద్యోగ అవార్డు రావడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని, ఇలాంటి అవార్డులు మరింత ఉత్సాహంతో విధులు నిర్వర్తించేందుకు ప్రోత్సాహాన్నిస్తాయని తెలిపారు. వసతి గృహంలోని పిల్లలను తన పిల్లలుగానే చూసుకుంటూ సేవ చేయడమే తన లక్ష్యమని అన్నారు. అవార్డు గ్రహీత స్వర్ణలతను పలువురు వార్డెన్లు, అధికారులు అభినందించి శు భాకాంక్షలు తెలిపారు.


## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సెయింట్ జోసెఫ్ విద్యార్థుల ప్రతిభ

**జనసముద్రం న్యూస్, జ్ఞానపురం, విశాఖపట్నం ,28,జనవరి**



77వ గణతంత్ర దినోత్సవ వేడుక - 2026 ఈరోజు ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సెయింట్ జోసెఫ్ కళాశాల విద్యార్థులు ఆంధ్ర విశ్వవిద్యాలయ మైదానంలో దేశభక్తి నృత్యం ప్రదర్శించారు. తరువాత కళాశాల మార్షల్ ఆర్ట్స్ విద్యార్థుల బృందం కర్రసాము, కరాటే మరియు నాంచుక్ ప్రదర్శించి ప్రేక్షకుల నుండి ప్రశంసలు పొందారు. ఈ బృందానికి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కె. మాణిక్య కుమారి మరియు స్పోర్ట్స్ పీడీ- డాక్టర్ ప్రవీణ్ బాబు నాయకత్వం వహించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రాజశేఖర్ చేతుల మీదుగా డాక్టర్ మాణిక్య కుమారి జ్ఞాపిక మరియు ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఎయు యూత్ అఫైర్స్ డీన్ ప్రొఫెసర్ హరనాథ్, ఎయు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ సింహాచలం విద్యార్థులను మరియు ప్రోగ్రామ్ ఆఫీసర్‌ను అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ షైజీ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ హేమ, ఆఫీస్ సూపరింటెండెంట్ సిస్టర్ మేరీ విద్యార్థులు మరియు అధ్యాపకులను అభినందించారు.

## "ఏఎన్ఎన్ తెలుగు" న్యూస్ ఛానల్ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జూలకంటి, కటికల బాలకృష్ణ



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,**
**వెల్దుర్తి, కారంపూడి, జనవరి 27;**

మాచర్ల నియోజకవర్గ "ఛీచీ"తెలుగు న్యూస్ ఛానల్ యొక్క నూతన సంవత్సర క్యాలెండర్ ను నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్దుర్తి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.
అలాగే పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయం వద్ద పట్టణ టీడీపీ మాజీ




అధ్యక్షులు కటికల బాలకృష్ణ ఆవిష్కరించారు.
 ఈ కార్యక్రమంలో కటికల అనిల్, తండా మస్తాన్ జానీ, ఎస్.వి.ఆర్ కృష్ణ , సారబోయిన నాగరాజు, రాజధాని శ్రీను,ఒద్దుల మల్లిఖార్జున, భవిరిశెట్టి పూర్ణ పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్యకర్తలే పార్టీకి బలం.. వారికి అండగా ఉంటాం: మార్గాని భరత్





**తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి,**
**జనసముద్రం, జనవరి 27:**

స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎంపీ, పార్టీ జాతీయ అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ ఆధ్వర్యంలో కార్యకర్తల విస్తృత సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం మరియు కార్యకర్తల సంక్షేమంపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పార్టీ కోసం శ్రమించే కార్యకర్తలకు అండగా నిలుస్తూ, భరత్ తన సొంత ఖర్చుతో రూ. 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని ప్రారంభించారు. తొలి విడతగా 10 మందికి బీమా పత్రాలను నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా భారత్ మాట్లాడుతూ "సేవ్ రాజమండ్రి" కార్యక్రమాన్ని ఉధృతం చేస్తామని, త్వరలోనే కార్పొరేషన్ ఎన్నికలకు సమాయత్తం అవుతామని భరత్ ప్రకటించారు.
 రాజమండ్రి సిటీలోని 42 వార్డులు, 96 సచివాలయాల పరిధిలో సుమారు 6000 మందితో 'జగనన్న సైన్యాన్ని' సిద్ధం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. అధ్యక్షుడు చెల్లుబోయిన వేణు, జిల్లా అబ్జర్వర్ గురునాథ రెడ్డి, రాష్ట్ర ప్రతినిధి నాగార్జున యాదవ్ తదితరులు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వమే మన బలమని, 2029లో జగనన్నను ముఖ్యమంత్రిగా, భరత్ ను ఎమ్మెల్యేగా గెలిపించుకోవడమే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. సమావేశం ప్రారంభంలో సీనియర్ నాయకులు నందెపు శ్రీనివాస్ తండ్రి నందెపు వెంకటరావు అకాల మరణానికి సంతాపంగా నాయకులు ఒక నిమిషం పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో మేడపాటి షర్మిల రెడ్డి, చందన నాగేశ్వర్, డాక్టర్ గూదూరి శ్రీనివాస్ మరియు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## అర్ధవీడులో "పొలం పిలుస్తుంది" కార్యక్రమం

**అర్ధవీడు జనవరి 27 (జనసముద్రం న్యూస్)**

అర్ధవీడు మండలంలోని వెలగలపాయ, రంగాపురం గ్రామాలలో మంగళవారం "పొలం పిలుస్తుంది" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కంది పంట సాగు చేస్తున్న రైతులకు అధికారులు కీలక సూచనలు చేశారు.




కంది పంటను ప్రభుత్వానికి అమ్మదలచిన రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేసుకుని ఉండాలని, అలాగే విక్రయానికి ముందుగా రైతు సేవా కేంద్రంలో ప్రొక్యూర్‌మెంట్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు.
మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో యూరియా ఎరువు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు భరోసా ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో వీఐఏ బాలేశ్వరయ్య, వెంకటేశ్వర్లుతో పాటు పలువురు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మంగళగిరి లోని ఎన్టీఆర్ భవన్లో జరిగిన పార్లమెంట్ వర్క్ షాప్



**జనసముద్రంన్యూస్, జనవరి 27;**

ఏపీ లోని మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో జరిగిన పార్లమెంట్ కమిటీ వర్క్ షాప్‌లో తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. 25 పార్లమెంట్ కమిటీల నుంచి 1050 మంది కమిటీ సభ్యులు వర్క్ షాప్‌కు హాజరయ్యారు.
నాలుగున్నర దశాబ్దాల పార్టీ ప్రయాణం, పార్టీ ఐడియాలజీ, క్యాడర్ మేనేజ్మెంట్, కార్యకర్తలకు ప్రాధాన్యం వంటి అంశాలను వివరించారు. సాధారణ కార్యకర్తలా సమావేశ మందిరంలో టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు చివర్లో కూర్చున్నారు. ఈ వర్క్ షాప్‌లో టీడీపీ ఏపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్, మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# రేపటి నుంచి శ్రీ లక్ష్మి నరసింహుని కల్యాణోత్సవాలు.

- 29 నుండి వచ్చేనెల 3 వరకు.
- 31 శ్రీ స్వామి వారి కల్యాణం.

**జనసముద్రం న్యూస్ జనవరి 27**
**ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి దత్తత దేవాలయమైన ఐ ఎస్. జగన్నాధపురం లో సుందరగిరిపై కొలువైన స్వయంభూ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి కల్యాణ మహోత్సవాలు గురువారం ప్రారంభం కానున్నాయి. ఉత్సవాలను వచ్చేనెల 3 వరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని ఆలయ ఈవో యర్రం శెట్టి. భద్రాజి తెలిపారు.

29న గురువారం ఉదయం 10:15 గంటలకు స్వామి, అమ్మవార్లను పెండ్లి కుమారుడు, పెండ్లి కుమార్తెలవా ముస్తాబు చేస్తారు.

30న శుక్రవారం ఆలయంలో నిత్య పూజలు, హోమాలు, బలిహరణ, నీరాజనం మంత్రపుష్పాలు తదితర కార్యక్రమాలు జరుగుతాయి.

31న శనివారం ఉదయం 11:10 గంటలకు కొండ కింద కళ్యాణమండపంలో దివ్య కల్యాణ


శ్రీ లక్ష్మీనరసింహస్వామి.

మహోత్సవాన్ని నిర్వహిస్తారు.

1న ఆదివారం సాయంత్రం 6:30 గంటల నుంచి కరుడ వాహనంపై గ్రామోత్సవం.

2నసోమవారంపంచామృతాభిషేకాలు,చందనోత్సవం, పూర్ణాహుతి, రాత్రి 7 గంటలకు ధ్వజారోహణ వేడుకలు జరుగుతాయి.

3న మంగళవారం జరిగే శేష వాహనంపై ద్వాదశ కోవెల ప్రదక్షిణలు, శ్రీ పుష్పయాగోత్సవంతో ఈ ఉత్సవాలు ముగుస్తాయి.

దాదాపుగా పూర్తయిన ఏర్పాట్లు.


స్వామివారి వాహనాలను ,చలువ పందిళ్లు సిద్ధం చేస్తున్న ఆలయ సిబ్బంది.

కల్యాణోత్సవాలు సమయం దగ్గర పడటంతో స్వామివారి వాహనాలను సిబ్బంది ముస్తాబు చేస్తున్నారు. ఇప్పటికే ఆలయ పరిసరాల్లో చలువ పందిళ్లు నిర్మించారు. ఆలయ గోపురం , పరిసరాలకు విద్యుత్ దీపాలంకారాలు చేశారు. దాంతో ఉత్సవ ఏర్పాట్లకు సంబంధించిన పనులు దాదాపుగా పూర్తయ్యాయి.

ఈ ఉత్సవాలను వీక్షించేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలిరావాలని ఈవో వై. భద్రాజి కోరారు.

# డిండి రొయ్య పిల్లల పంపిణిలో గోల్ మాల్

- -మత్స్య కారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం కానీ డిండి ప్రాజెక్టులో జరిగేదంతా దోపిడీ
- -నాసిరకం రొయ్య పిల్లలను వదిలిన అధికారులు
- -వదిలిన పిల్లలు వదిలినట్లే చనిపోయిన వైనం
- -5 లక్షల పిల్లలకు గాను వదిలింది కేవలం 20 వేలు మాత్రమే
- -మిగిలిన పిల్లల లెక్కలు చూపించుటలో అధికారులు నీళ్లు నములుతున్న వైనం
- -అధికారుల నిర్లక్ష్యంతో మోసానికి గురవుతున్న స్థానిక మత్స్య కార్మికులు.
- -కమీషనర్,కలెక్టర్లు ఈ అవినీతి బాగోతంపై కఠిన చర్యలు చేపట్టాలి.

**జనసముద్రం న్యూస్ జనవరి 27 : డిండి :-**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమమే ధ్యేయంగా మత్స్య కార్మికులకు జీవనోపాధి కల్పించి వారికీ భరోసా కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత రొయ్య పిల్లల పంపిణికి శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగానే నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని డిండి ప్రాజెక్టులో రొయ్య పిల్లల విడుదలకై స్థానిక మత్స్య సహకార సంఘంతో కలిసి సంబంధిత అధికారులు



మంగళవారం రొయ్య పిల్లల పంపిణీ చేపట్టారు.కానీ పంపిణి చేయవలసినవి ఐదు లక్షల రొయ్య పిల్లలు కాగా కేవలం 20వేల పిల్లలను వదలడంతో స్థానిక మత్స్యకారులు అధికారులను తీయడంతో ప్రాజెక్ట్ వద్ద గందరగోళం నెలకొంది.నాసిరకం పిల్లలు వదిలారనిమత్స్యకార్మికులు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం లక్షలు ఖర్చు చేసి పథకం ప్రారంభించిన అధికారుల నిర్లక్ష్యంతో దోపిడీకి గురవుతున్నట్లు మండిపడుతున్నారు.వదిలిన నాసిరకం పిల్లలు కావడంతో నీటిలోనే చనిపోతున్నా నిమ్మకు నిరేత్తి నట్లు చూసి చూడనట్లు వదిలి చేతులు దులుపుకున్నారనే ఆరోపణలు బలంగా



వినిపిస్తున్నాయి.దీనిపైఉన్నతదికారులుప్రజాప్రతినిధులు ఎలాంటి చర్యలు చెప్పడుతారో వేచి చూడాలి.ఈ విషయంపై అసిస్టెంట్ డైరెక్టర్ అఫ్ ఫిషరీస్ రాజారం ను వివరణ కోరగా వాస్తవంగా వచ్చిన పిల్లలు తక్కువగానే ఉన్నాయని మిగిలిన పిల్లలు త్వరలో వదులుతామని చెప్పి చేతులు దులుపుకోవడం కొస మెరుపు.అధికారులు మరియు మత్స్య కార్మిక సంఘం సభ్యులు కుమ్మక్కై ముడుపులు తీసుకోని పూర్తి పిల్లలు వదిలినట్లు తీర్మానం చేసి పంపిస్తారని, ప్రతిసారి ఇదే దోపిడీ జరుగుతుందని మత్స్యకారులు ఆరోపిస్తున్నారు.మరి దీనిపై ఉన్నతాధికారులు ఏవిధమైన చర్యలు చెపడతారో వేచి చూడాలన్నారు.

# వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన

**జనసముద్రం న్యూస్ , పల్నాడు జిల్లా ప్రతినిధి,జనవరి 27**



జిల్లా వ్యవసాయ సలహా మరియు సాంకేతిక కేంద్రాల నుంచి వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్. ఎం .నగేష్ మాచర్ల మండలం రాయవరం గ్రామం లో కంది మరియు మొక్కజొన్న పంట పొలాలను సందర్శించారు. కంది పంటలో పూత దశలో మారుకా గూడు చుట్టు పురుగును నియంత్రించడానికి ఇమామెక్టిన్ బెంజోయేట్ 5 శాతం ఎస్ జి పురుగు మందు 0.5 గ్రాములు మరియు 2 మి.లీ. 1500 పి పి యం వేప నూనెను లీటరు నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలని సూచించారు. కంది పంటలో కొత్త విత్తన రకమైన ఎల్ ఆర్ జి 454 ను వేసుకున్నట్లయితే ఎండు తెగులు తట్టుకుని అధిక దిగుబడులు ఇస్తుంది అని తెలియ చేసారు. మొక్క జొన్న పంటలో కత్తెర పురుగు నివారణకు డెలిగేట్ 200 మీ. లీ. మందును ఎకరమునకు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలని తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో మాచర్ల వ్యవసాయ విస్తరణ అధికారి ఎం. మార్కండేయులు, రైతు సేవా కేంద్రం సిబ్బంది యం. శివా నాయక్ మరియు రాయవరం గ్రామ రైతులు పాల్గొన్నారు.

# యువగళం పాదయాత్ర ఒక చరిత్ర: చిరుమామిళ్ల మధుబాబు



**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,జనవరి 27**

నారా లోకేష్ చేపట్టిన 'యువగళం' పాదయాత్ర ప్రారంభమై మూడేళ్లు పూర్తయిన సందర్భంగా పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ చిరుమామిళ్ల మధుబాబు విలేకరుల సమావేశంలో తెలియజేశారు
నియంత పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడేందుకు లోకేష్ సాహసోపేతంగా ఈ యాత్రకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. గత ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా వెనక్కి తగ్గకుండా, తాతకు తగ్గ మనవడిగా, తండ్రికి తగ్గ తనయుడిగా లోకేష్ తన పట్టుదలను నిరూపించుకున్నారని ప్రశంసించారు.

# ఈనెల 29న పల్నాడు జిల్లా అధ్యక్షులుగా ప్రమాణస్వీకారం చేయనున్న షేక్ జానీ సైదా

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, జనవరి 27;**



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో... ప్రజల్లో నుంచి పుట్టిన నాయకుడు షేక్ జానీ సైదా 29-1-2026 వ తేదీ సాయంత్రం 4 గం.లకు పల్నాడు జిల్లా అధ్యక్షులుగా నరసరావుపేట పట్టణంలోని ఎస్ ఎస్ ఎన్ కాలేజీ గ్రౌండ్లో అంగరంగ వైభవంగా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల సమక్షంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగబోతున్నది. కావున పల్నాడు జిల్లా ప్రజలు, కార్యకర్తలు, కూటమి నాయకులు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నారు.



# తిరునాళ్లకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలి..!
# అధికారులతో సమీక్షించిన ఎమ్మెల్యే జూలకంటి

**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,జనవరి 27**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని సత్రశాల శ్రీ గంగాభ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జునస్వామి వారి తిరునాళ్లకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రతిష్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశించారు. మంగళవారం మండల పరిధిలోని సత్రశాలలో అధికారులతో మహాశివరాత్రి ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. రూ. 5 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధికి కేటాయించిన పనులను సమీక్షించారు. వేలాదిగా తరలి వచ్చే భక్తుల కోసం తాగునీరు, మెడికల్, ట్రాఫిక్ ఇబ్బందులపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపి జిల్లా అధ్యక్షుల శిక్షణ కార్యక్రమంలో దిశానిర్దేశం చేస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జనవరి 27 ద్వారకాతిరుమల.**



మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్లో జరిగిన పార్లమెంట్ కమిటీ వర్క్ షాప్ తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులకు శిక్షణ కార్యక్రమం ఘనంగా కొనసాగుతోంది. నూతనంగా ఎంపికైన పార్లమెంట్ పార్టీ అధ్యక్షులకు మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం ఇందులో భాగంగా మంగళవారం శిక్షణా కార్యక్రమంలో పాల్గొని, పార్టీ బలోపేతం, కార్యాచరణ విధానం, ప్రజాసేవలో నాయకుల పాత్రపై దిశానిర్దేశం చేస్తున్న గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు .
నాయకత్వం అంటే బాధ్యత, సేవ అంటే నిబద్ధత అనే స్ఫూర్తిని జిల్లా అధ్యక్షుల్లో నింపుతున్న ఈ కార్యక్రమం పార్టీ భవిష్యత్తుకు మార్గదర్శకం. తెలుగుదేశం పార్టీ ప్రజల పార్టీ బలమైన నాయకత్వం బలమైన ఆంధ్రప్రదేశ్ నాలుగున్నర దశాబ్దాల పార్టీ ప్రయాణం, పార్టీ భావజాలం, క్యాడర్ మేనేజ్మెంట్, కార్యకర్తలు ప్రాధాన్యం వంటి అంశాలపై శిక్షణా తరగతులు నిర్వహించారు.


# కడపలో ఈడిగ భవన్ నిర్మాణానికి 50 సెంట్లు ప్రభుత్వ భూమి కేటాయించాలి -రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నర్సయ్య

**ఒంటిమిట్ట ,జనసముద్రం న్యూస్,జనవరి 27:**



కడప జిల్లా కేంద్రమైన కడప పట్టణంలో ఈడిగ కులస్తులకు ఈడిగ భవం నిర్మాణానికి గాను ప్రభుత్వం నుంచి 50 సెంట్ల భూమిని కేటాయించాలని రాష్ట్ర మాజీ డైరెక్టర్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కొమరా వెంకట నరసయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఒంటిమిట్టలో ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ఈడిగ బోనం ఏర్పాటుచేసేందుకు తన వంతు కృషి తప్పక చేద్దామన్నారు
ఈడిగ కులస్తుల సంక్షేమ కోసం వారి అభివృద్ధి కోసం వారి ఐక్యత కోసం రాబోయే కొద్ది రోజుల్లో కార్యాచరణ ప్రణాళికను ఈడిగ కులస్తులపెద్దల అనుమతితో సమైక్యంగా సాధిస్తామన్నారు ఈడిగ కులస్తుల ఐక్యత వర్ధిల్లాలని హృదయపూర్వకంగా కోరారు




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram